



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 08 మే 2025

పేజీలు 13


# వాటే ప్లానింగ్..
# ఎవరికి 'రీ' ఛార్జ్.. షీట్!?




- కమిషనర్ల ఫోర్జరీ సంతకాలు
- కోర్టు నోటీసులా ఆ మేతా'ధికారులకు కాసుల పంటే
- నాడు అలా నేడు ఇలా అనధికారికానికి ముప్పేట దోపిడి
- ఒక్కే దెబ్బ రూ.10కోట్ల అక్రమ వసూళ్లకు పక్కా ప్రణాళికలు
- మేయర్, ఎమ్మెల్యే, కమిషనర్ ప్రమేయం పై ఆరోపణలు
- వెలుగు చూడని వందల్లో చార్జ్ షీట్‌లు లోలోన పలువురివి సెటిల్మెంట్
- నిద్రావస్తలో నిఘా, దర్యాప్తు సంస్థల అధికారులు

పేజీ 4



# విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు
## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ జ్యోతి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు. అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు.అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఏవో వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ బుకింగ్‌లో రైతులకు అన్యాయం

- కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా ఫలితం సున్నా
- స్కూలు మైదానంలో వేల బస్తాల ధాన్యం
- వర్షం వచ్చిందంటే ధాన్యం గంగపాలే ..
- ఈ క్రాపింగ్ ఉంటేనే కొంటామంటున్న అధికారులు
- రైతులకు ఆత్మహత్యలే శరణ్యం

కనేకల్ మండలం పరిధిలోని రైతులు తమ పొలాలలో సాగు చేసిన పంటలను ఈ క్రాపింగ్ చేసే విధానంలో వ్యవసాయ సిబ్బంది రైతులకు చెప్పకుండా తూతూ మంత్రంగా చేశారని మండల రైతులు ఆరోపించారు.



02



## ముఖ్యమంత్రి జిల్లా పర్యటన
# బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఈనెల 9 వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామంలో పర్యటించనున్నారు. ఈనేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఆయన పర్యటించే ప్రదేశాలైన హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు, గ్రామ సభ, హెలిప్యాడ్‌ల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టేలా ఎస్పీ ఆదేశించారు.

## హంద్రీనీవా కాలవలో
04

# గంపెడు మట్టి తీయని వారా మాట్లాడేది..?
## అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

వైసిపి ప్రభుత్వ హయాములో హంద్రీనీవా కాలవలో గంపెడు మట్టి కూడా తీయని మీరా మాట్లాడేది

## వేరుశనగ చెక్క బహిరంగ వేలం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెడ్డిపల్లి జిల్లా జైలు ఆవరణలో వేరుశనగ చెక్క బహిరంగ వేలమా నిర్వహిస్తున్నట్లు జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి షఫీ ఉర్ రెహమాన్ తెలిపారు. ఈ బహిరంగ వేలం 9వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు కడప రేంజ్ అధికారుల పర్యవేక్షణ నిర్వహిస్తామని ఆయన తెలిపారు. 20వేల రూపాయల ధరావత్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నదలచినవారు ముందస్తుగా కూడా పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

## ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా చిత్రలేఖనం, గణితంలో మెలకువలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రంధాలయాలలో ఉచిత వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా గుంతక ల్లు శాఖా గ్రంధాలయం నందు కూడా ఘనంగా నిర్వహించబడు చున్నవి. బుధవారం గుంతకల్లు గ్రంధాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమములో భాగంగా పిల్లలకు సుప్రసిద్ధ చిత్రకారుడు శ్రీధరన్ చే చిత్రలేఖనములో మెలకువలు నేర్పించడమైనది. అదేవిధంగా శిక్షకులు గణిత ఉపాధ్యాయులు హనుమంతరాయుడు చే పిల్లలకు గణితంలోని మెలకువలు నేర్పించడమైనది. తదుపరి తెలుగు విశ్రాంత ఉపాధ్యాయులు గంగరాజుచే పిల్లలకు నీటి పద్యాలు పాడి నేర్పించడమైనది. ఆ తర్వాత పిల్లలకు క్యారం, చెస్ ఆటలతో అలరించడమైనది. ఈ కార్యక్రమం నందు గ్రంధాలయ సిబ్బంది ఎం హేమలత గ్రంధాలయంధికారిణి, సిబ్బంది సి రాము, పాఠకులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించాలి - ఎంపిడిఓ



గుత్తి, మేజర్ న్యూస్ : మహాత్మ జాతీయ ఉపాధి పథకంలో గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని యంపిడిఓ ప్రభాకర్ ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. బుధవారం స్థానిక యంపిడిఓ కార్యాలయంలో యంపిడిఓ ప్రభాకర్ అధ్యక్షతన ఏపిఓ రమేష్ ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులు చేస్తున్న కూలీలు హాజరు రికార్డులు నమోదు చేయాలన్నారు. ఎండలు ఎక్కువ ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి పేర్కొన్నారు. వారికి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి ప్రభాకర్, టెక్నికల్ అసిస్టెంట్ మల్లికార్జున, రామభాస్కర్ తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డిని సన్మానించిన మండల అధికారులు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : ఇటీవలే రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమితులైన గొడసలపల్లి ఉండాలా హనుమంత్ రెడ్డి ని బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. దాసా నాయక్, ఈ ఓ ఆర్ డి యోగానంద, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశులు, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, పంచాయతీ రాజ్ కార్యదర్శులు రాజు, నాగరాజు, ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు రామకృష్ణ, సిబ్బంది రామచంద్ర, వరుణ్, కిరణ్, కలిసి హనుమంత్ రెడ్డిని ఘనంగా పూలమాలలతో, శాలువాతో సత్కరించారు.

## ఈ క్రాప్‌బుకింగ్‌లో రైతులకు అన్యాయం

కనేకల్, మేజర్ న్యూస్ : ఈ సందర్భంగా పలు రైతులు మాట్లాడుతూ ప్రతి ఏటా పంట వేసిన నెలలోపే పొలాల దగ్గరికి వచ్చి వ్యవసాయ అధికారులు సిబ్బంది ఈ క్రాపింగ్ బుకింగ్ చేసుకునేవారు ఈసారి అవేమీ పట్టనట్టు కేవలం బడా రైతులు కొంతమంది పేర్లే ఈ క్రాపింగ్ చేయడంపై వ్యవసాయ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు రైతులు. ఈ క్రాపింగ్ నమోదు కాలేకపోవడం వలన పండించిన వరి ధాన్యాన్ని కొనేవాడే దిక్కు లేక రైతుల విలవిలాడుతున్నారు. వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే గత పది రోజుల క్రితం అట్టహాసంగా ప్రారంభించిన ఒరి ధాన్యాన్ని పట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పండించిన పంటని బహిరంగ మార్కెట్లో 1900 ఉండగా ప్రభుత్వము 2350 రైతుల వద్ద పడతామని ప్రకటించడంతో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు పంటను అమ్మకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ హై స్కూల్ మైదానములో వేల బస్తాల వరి ధాన్యాన్ని గ్రౌండ్ అంతా ఆరబోసుకున్నారు. వరుణుడు పగ పట్టి వర్షం వచ్చిందంటే ధాన్యం గంగార్పణం కావాల్సిందే రైతులు నట్టేట మునిగినట్లే. గత పది రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే వరి కొనుగోలు కేంద్రాన్ని అట్టహాసంగా ప్రారంభించి రైతుల వద్ద ప్రభుత్వమే వరి కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. అధికారులు మాత్రం లారీలు రాలేదని జిపిఎస్ ట్రాకింగ్ లారీలు మాత్రమే లోడ్ చేయాలని రైతులకు చెప్పడంతో బహిరంగ మార్కెట్లో జి పిఎస్ ట్రాకింగ్ ఉన్న లారీలు దొరకడం కరువైంది. దీనితో రైతుల పండించిన ధాన్యాన్ని స్కూలు మైదానంలోనే ఆరబోసుకున్నారు. ప్రతిరోజు వరస సూచనతో ఆకాశం ఎక్కుతుండటంతో వర్షాలు పడతాయేమోనని రైతులు తమ ప్రాణాలను అరచేత్తో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్నారు. రైతు పండించిన ప్రతి బస్తాన్ని ఈ క్రాపింగ్ తో సంబంధం లేకుండా వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఉపాధ్యక్షులుగా

### ఆయుష్ సుధాకర్, కార్యనిర్వహక కార్యదర్శిగా ఆర్ అండ్ బి ఈశ్వరయ్య



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర శాఖ ఉపాధ్యక్షులుగా ఆయుష్ డిపార్ట్మెంట్ కు చెందిన కె.సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే నగర శాఖ కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ కు చెందిన టి. ఈశ్వరయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తామని ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బి. గోపికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాము నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూపురం మున్సిపాలిటీకి రూ.92.50 కోట్లు నిధులు విడుదల

### బాలయ్య బాబుకు పుర ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నాయకులు




హిందూపురం మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేడు హిందూపురం మున్సిపాలిటీకి 92.50 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కి మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ , టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గతంలో 66 కోట్లతో అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు జరిగినది. ఆ తరువాత ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో పట్టించుకోలేదు. మరల తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అప్పటి 66 కోట్లు, ఇప్పటికీ 92.50 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపిన తరువాత బాలయ్య బాబు అహర్నిశలు కష్టపడి, హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో 92.50 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఘనత మన బాలయ్య బాబు కే దక్కుతుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి నేడు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా బాలయ్య బాబు కి పుర ప్రజల తరపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు స్వీట్స్ పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టీడీపీ సీనియర్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోండి

అగళి మేజర్ న్యూస్: ఎన్నో రోజులు గా ఎదురు చూస్తున్న ప్రజలకు కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు ప్రభుత్వం వెబ్సైట్ విడుదల చేసిందని ఇప్పటివరకు రేషన్ కార్డు పొందనివారు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సి ఎస్ డి టీ భాగ్యమ్మ తెలిపారు. అదేవిధంగా రేషన్ కార్డులో సభ్యుల చేర్పుల కొరకు, రేషన్ కార్డులో సభ్యుల తొలగింపు కొరకు, రేషన్ కార్డులో విభజన కొరకు, రేషన్ కార్డు సరెండర్ కొరకు, రేషన్ కార్డ్ అడ్రస్ మార్పిడి కొరకు, రేషన్ కార్డులో ఆధార్ సీడింగ్ కొరకు 7 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని ఆయా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని సి ఎస్ డి టి భాగ్యమ్మ తెలిపారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, : నగర శివారులోని సోమలదొడ్డి వద్ద రైలు కిందపడి నగరంలోని వినాయక నగర్ కు చెందిన నాగరాజు అనే వెల్డింగ్ షాప్ యజమాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పలుత గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి రైల్వే ఎస్సై వెంకటేష్ కు సమాచారాన్ని అందజేశారు. దీంతో ఆయన తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విషయాన్ని తెలియజేసి మృతి చెందినది నగరంలోని వినాయక నగర్ కు చెందిన నాగరాజుగా గుర్తించారు. దీంతో మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోనే మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భారత్ సత్తాను చాటిన ఆపరేషన్ సింధూర్...

### దేశంలో ప్రతి ఒక్కరూ ప్రధాని మోడీకి అండగా నిలుస్తాం..

### జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భవాని రవికుమార్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గత 15 రోజుల క్రితం జమ్మూకాశ్మీర్ లోని పహల్గావ్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ జరిపిన ఆపరేషన్ సింధూర్ భారత్ సత్తా ఏమిటో ఉగ్రమూకులకు తెలిసి వచ్చేలా చేసింది. దేశంలోని ప్రతి పౌరుడు భారత ప్రధాని నరేంద్ర మోడీ వెనుక ఉన్నారని... జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఎక్కడ పౌరులను లక్ష్యం చేయకుండా ఉగ్రముగుల స్థావరాలపైనే గురిపెట్టడం మన ఆర్మీకి ఉన్న నిబద్ధతను చాటిందన్నారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశ ప్రజల ఆత్మాభిమానంగా భావిస్తున్నారని భవాని రవికుమార్ పేర్కొన్నారు.

## రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాజీలేని స్వాతంత్ర్య పోరాట యోధుడు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు మరణించి ఈనాటికి వందేళ్ళు పూర్తి అవుతున్న సందర్భంగా ఏ ఐ డి ఎస్ ఓ, ఏ ఐ డి ఐ ఓ, ఏ ఐ ఎం ఎస్ ఎస్ మరియు అల్లూరి సీతారామరాజు శతవర్ధంతి నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం క్లాక్ టవర్ వద్ద బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి మరణపు తుదిఘట్టంలో జరిగిన సంఘటనపై డ్రామాను మరియు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరి శత వర్ధంతి నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజులు, కె. తబ్రేజ్ ఖాన్ మరియు ఏ ఐ ఎం ఎస్ ఎస్ మహిళా సంఘం నగర అధ్యక్షులు గురులక్ష్మి, ఏ ఐ డి ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఇ. మహేష్ పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.





## కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ భాస్కర్

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గం కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రాన్ని శింగనమల ఎంపీడీఓ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కుట్టు శిక్షణ అందిస్తున్న టైలరింగ్ మాస్టర్స్ సుజాత,నందిని మరియు అక్కడ కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న వారిని అడిగి ఏమైనా మీకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. తమకు వేసవికాలం కాబట్టి తమకు రెండు ఫ్యాన్లు బిగించాలని,అదేవిధంగా చల్లని తాగునీరు ఏర్పాటు చేయాలని కోరారు.తప్పకుండా ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకెళ్ళి తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తామని హామినిచ్చారు. అనంతరం కుట్టు శిక్షణ కేంద్రంనకు 30 మీటర్ల క్లాత్ ను ఎంపీడీఓ భాస్కర్ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో వారికి వితరణగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పట్టుదలతో శింగనమల నియోజకవర్గం కేంద్రంలో కుటుంబ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. ఇప్పటికే దాదాపు 140 మంది పైగా మహిళలను అర్హులుగా గుర్తించామని ఇంకా ఎవరికైనా అవసరం ఉంటే వారిని కూడా గుర్తించి కుట్టు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తామని తెలియజేశారు. కుట్టు శిక్షణలో మంచి ప్రావీణ్యం పొంది మీకు మీకుటుంబాలకు జీవనోపాధి కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతోనే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుట్టు శిక్షణ కేంద్రంను తీసుకవచ్చారని ఎమ్మెల్యేకు మంచి పేరు తీసుకురావాలని మహిళలకు ఆయన విన్నవించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు మరియు వెల్ఫేర్ అసిస్టెంట్ మధుసుధన్ , కాయల రమణయ్య, సురేష్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో విషాద సంఘటన.. బ్రాంచ్ కెనాల్ లో మునిగి ముగ్గురు మృతి





**యల్లనూరు,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో విషాద సంఘటన చోటు చేసుకుంది.యల్లనూరు మండలం కల్లూరు గ్రామ సమీపంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్ లో బట్టలు ఉతకడానికి వెళ్లి ముగ్గురు మృతి చెందారు.మృతులు కల్లూరు గ్రామానికి చెందిన నాగలక్ష్మమ్మ, (65) లిడియా (9) , జాషువా డానియల్ (7)గా గుర్తించారు. మృతురాలు నాగలక్ష్మమ్మ బట్టలు ఉతుకుతుండగా మనవడు, మనవరాలు నీటిలో ఆడుకుంటుండగా మునిగిపోయారు.నీటిలో మునిగిపోయిన మనుమడు , మనవరాలిని కాపాడడానికి వెళ్లిన నాగలక్ష్మమ్మ కూడా నీటిలో మునిగి మృతి చెందడం జరిగింది.దీంతో యల్లనూరు మండలం కల్లూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి.సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతదేహాలను వెలికి తీయించారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు యల్లనూరు పోలీసులు తెలియజేశారు.

## తెలుగుభాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అలరించిన పౌరాణిక నాటక ప్రదర్శన



**గుంతకల్లు, మేజర్ న్యూస్ :** మండలంలోని కదిరిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ తెలుగుభాష సాంస్కృతిక శాక ఆధ్వర్యంలో నిర్వహించిన సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా స్వర రాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయం వ్యవస్థాపక అధ్యక్షులు ఎం దేవరాజు మాట్లాడుతూ పౌరాణిక రంగస్థల నాటకాలు రోజురోజుకూ అంతరించిపోతున్న ఈ తరుణంలో పేద కళాకారుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నాటక ప్రదర్శనలు కల్పించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిరూపితమైనది. ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎం దేవరాజు, వీరభద్ర గౌడ్, నారాయణరెడ్డి, పుంజా కృష్ణారావు, నాగార్జున, సుధాకర్, మస్తాన్, వన్నూరప్ప, గోరంట్ల, అనితకుమారి, నాగవేణిలు తమ తమ మధురగానముతో పాటు పోటీపడి నటనా చాతుర్యం కణపరచడంతో ప్రజలు వన్సు మోర్లు రూపంలో మరి మరి పాడించుకుని కళాకారులకు కనక వర్షం కురిపించారు. నాటకంను చూచుటకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. కళాకారులకు గ్రామ పెద్దలు అభిమానులు సన్మానం చేశారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి - ఎంపీడీవో

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో దివాకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5 ,6,7 తేదీలలో ఏ నారాయణపురం 1,2,4, రాజీవ్ కాలనీ 1 గ్రామపంచాయతీలో ప్రత్యేక ఆధార్ క్యాంప్ లు ఏర్పాటు చేశామని, 8న చియ్యేడు, ఆలమూరు, అక్కంపల్లి, కామారుపల్లి గ్రామపంచాయతీలు, 12న చియ్యేడు, మన్నీల, అక్కంపల్లి, కందుకూరు 1 గ్రామపంచాయతీలు,13 న పూలకుంట, మన్నిలా, ఆకుతోటపల్లి 1, కందుకూరుబి1 పంచాయతీలలో, 14న పూలకుంట, సోమలదొడ్డి, ఆకుతోటపల్లి 2, కందుకూరుబి2, గ్రామపంచాయతీలు, 15న తాటిచెర్ల, సోములదొడ్డి, ఇటుకులపల్లి, కందుకూరు టు గ్రామపంచాయతీలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆధార్ లో మార్పులు చేర్పులు కోసం విద్యార్థులు, ప్రజలు తగిన ఆధారాలతో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులకు వెళ్లి సరి చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు.

## తూతూ.. మంత్రంగా సర్వసభ్య సమావేశం

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం మండల కేంద్రంలోని ఎంపీడీవో



కార్యాలయం నందు బుధవారం రోజున సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి నెల జరిగే ఈ సర్వే సభ్య సమావేశంలో ప్రజల సమస్యలపై అన్ని శాఖల అధికారులు,ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమస్యల పరిష్కార దశగా కృషి చేయాల్సి ఉంటుంది. కానీ అలాంటిది బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు గ్రామా పంచాయతీలలో క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురాకపోగా పలు ప్రభుత్వ శాఖ అధికారులు మాత్రం జరగబోయే సమస్యల గురించి ఊదరగొడుతున్నారే తప్ప సమస్యలు ఉన్న గ్రామాలలో ప్రజాల సమస్యలు పరిష్కరించే తీరు కనిపించలేకపోయింది. దాంతో ప్రభుత్వ సమావేశ నిర్వహణ ఖర్చులు వృధా అవుతున్నాయే తప్ప సమస్యలు ఉన్న గ్రామాలపై దృష్టి సాధించడానికి ప్రయత్నించినట్లు కనిపించలేదు.

## పామిడిలో ఘర్షణ



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని నారాయణస్వామి (సంతమార్కెట్) వీధిలో బుధవారం సాయంత్రం ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు సమాచారం మేరకు... నారాయణస్వామి వీధికి చెందిన శివ, హనుమాన్ థియేటర్ లింక్ రోడ్డుకు చెందిన బాలరాజు ఇరువర్గాలు పాతకక్షలను మనస్సులో పెట్టుకొని ఘర్షణకు పాల్పడ్డారన్నారు. ఈ ఘర్షణలో బాలరాజు రక్తగాయాలపాలయ్యారన్నారు. క్షతగాత్రున్ని స్థానికులు హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## డీఎస్సీ ఉచిత శిక్షణ కోసం విభిన్న ప్రతిభావంతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలోని టెట్ కు అర్హత సాధించిన విభిన్న ప్రతిభావంతుల అభ్యర్థులకు విజయవాడలో ఉచిత మెగా డీఎస్సీ శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా సహాయ సంచాలకులు బి వినోద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు ఆసక్తి గల విభిన్న ప్రతిభావంతులు ఈనెల 11లోపు ఆన్లైన్లో ఎండిఎఫ్ సి.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ లో దరఖాస్తు చేసుకోవాలని, కనీసం 40% వికలాంగత్వం ఉన్న వారు మాత్రమే అర్హులని ఆయన తెలిపారు. అభ్యర్థుల ఉచిత శిక్షణ ఎంపిక తెట్టు స్కోరు ఆధారంగా జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థులకు ప్రత్యేక బోధన పద్ధతుల్లో శిక్షణ, స్టడీ మెటీరియల్, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని టెట్ కు అర్హత సాధించిన విభిన్న ప్రతిభావంతులు ఉచిత డీఎస్సీ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు బి వినోద్ తెలియజేశారు.

## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



**పామిడి. మేజర్ న్యూస్:** శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం వాసవీ మాత జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యం లో కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని శోభాయా మానంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారికి మేలుకొలుపు పాడారు. అనంతరం వాసవీ మాత మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలు, నగలతో అలంకరించి ప్రత్యేక పూజలు, ఉత్సవ విగ్రహాన్ని రంగు రంగుల పూలతో అలంకరణ చేసి గ్రామోత్సవం చేశారు. మహిళలు అమ్మవారి కళశాలను చేతబుని మంగళ వాయిద్యాలతో ఉత్సవం చేశారు.ప్రతియేట వైశాకమాసం శుద్ధ దశమి రోజు జయంతి నిర్వహిస్తారు ప్రభుత్వ వైద్యాశాల లో ఉచిత సేవలపై కమలాదర్ ప్రసంగించారు.సంఘం అధ్యక్షులు ఉపేంద్ర,ధర్మకర్త సాయిప్రకాష్, విశ్వం, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నారాయణ మూర్తి, మాజీ అధ్యక్షులు రత్నమయ్య, నల్లయ్య, నాగార్జున, వాసవి మాత్రు మండలి రాజేశ్వరి, నాగవల్లి, కీర్తి. పాల్గొన్నారు.

### వాస్తవాలను చెక్ చేసుకోకుండా సోషల్ మీడియాలో

## ఫేక్ న్యూస్ /పోస్టులు పెట్టి ఇబ్బందులు తెచ్చుకోవద్దు

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అలజడులు, విద్వేషపూరితమైన మెసేజ్లను... ఆడియో, వీడియోలను షేర్ చేస్తే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. ఫెహల్గాం ఉగ్రదాడి, అనంతర పరిణామాల నేపథ్యంలో... విద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసినా, పోస్ట్ చేసినా... ఆడియో, వీడియో మెసేజ్ ల రూపంలో గ్రూపుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరిస్తాన న్నారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసేముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాతే సోషల్ మీడియాలో షేర్ చేయాలి. అలా కాకుండా ఫేక్ న్యూస్/మెసేజీలు, రెచ్చగొట్టే/కించపరిచే వ్యాఖ్యలు, తదితర మెసేజీలు ఫార్వర్డ్ చేస్తే గ్రూప్ అడ్మిన్లే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ప్రతి సామాజిక మాధ్యమాల గ్రూపులను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా పోలీసులు, సైబర్ సెల్ పోలీసులతో నిఘా ఉంచామని... తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దని కోరారు.

## ఘనంగా వీరబ్రహ్మాం ఆరాధన మహోత్సవం



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రం లోని చెరువు కట్ట సమీపంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేం ద్రస్వామి గుడిలో బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాలను భక్తాదు లు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి, గోవింద మాంబ, సిద్దయ్య స్వాముల విగ్రహాల కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.పూజలలో పాల్గొన్న భక్తాదులకు తీర్థ ప్రసాదా లతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీవీర బ్రహ్మంగారి భక్తాదులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మొదలైన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ విశ్వ వసు నామ సంవత్సరం వైశాఖ దశమి, ఏకాదశి బుధవారం బెలుగుప్ప గ్రామం నందు వెలసిన, శ్రీ రామాంజనేయ స్వామి, శ్రీ విరూపాక్షేశ్వర స్వామి ఆశ్రమ నందు స్వామివారి ఆరాధన మహోత్సవము వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 6గంటల నుండి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారికి అభిషేకం (ఆరాధన) పూజ పూలతో ప్రత్యేక అలంకరణ అనంతరం మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం మంగళహారతి నిర్వహించారు. రాత్రి 7గంటల నుండి భజన కార్యక్రమం మరియు ( నారాయణ సేవ) అన్నదాన కార్యక్రమాలు పీఠాధిపతులు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

## ఘనంగా ఆరాధనోత్సవం




**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలోని 44వ జాతీయ రహదారి సమీపంలో వెలసిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో కొలువుదీర్చి పట్టణ పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## పరిగిలో మాక్ డ్రిల్



**పరిగి మేజర్ న్యూస్ :**పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పరిగిలో పైడేటి సర్కిల్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో బుధవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ మధ్యాహ్నం 1గంటకు మొదలైంది. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు ఎమ్మార్వో హసీనా సుల్తానా పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు.పైడిటీ సర్కిల్లో మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. మండలంలో అధికారులు మాక్ డ్రిల్ తెలియజేస్తూ వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో అధికారులు అవగాహ న కల్పించారు. దాదాపు గంట పాటు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్య క్రమంలో రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ భారత పౌరుషానికి ప్రతీక...

### జనసేన జిల్లా నాయకులు బళ్లారి అనిల్ కుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** భారత పౌరుషానికి ప్రతీక ఆపరేషన్ సింధూర్ అని జనసేన నాయకులు బళ్లారి అనిల్ కుమార్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ పహల్గావ్ లో జరిగిన ఉగ్ర దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం ప్రతి భారతీయుడికి గర్వంగా ఉందన్నారు. ఎంతటి విపత్కర పరిస్థితులు ఎదురైన ప్రతి పౌరుడు ప్రధాని మోడీకి మద్దతుగా నిలుస్తారని అనిల్ కుమార్ అన్నారు.

## పాడిరైతులకు ప్రభుత్వం చేయూత

### సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ప్రతి రైతు ఇంట పాడి వెల్లివిరియాలని, పాడి రైతులకు సబ్సిడీ ధరతో దాణా అందజేస్తూ ప్రభుత్వం చేయూత నిస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని 74 ఉడేగోళం రైతు సేవా కేంద్రంలో సబ్సిడీ ధరతో అందించే పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెటర్నరీ ఏడీ నాగలింగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాడిరైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాడి అభివృద్ధి చెందాలంటే పశువులకు దాణా ఎంతో అవసరమన్నారు. అయితే బహిరంగ మార్కెట్లో ధరలు ఎక్కువగా ఉండడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ధరతో పాడిరైతులకు దాణా అందజేయడం హర్షణీయమన్నారు. 50 కేజీల నాణ్యమైన దాణా పూర్తి ధర రూ. 1, 110 లు కాగా, ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ధర అంటే రూ.555 లకే అందజేస్తుందని తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏడీ నాగలింగేశ్వ రెడ్డి మాట్లాడుతూ ఈ మండలానికి 25 మెట్రిక్ టన్నుల దాణా కెటాయించినట్లు తెలిపారు. మండల




పశువైద్యాధికారి సూర్యనారాయణ రెడ్డి పశుసంవర్ధక శాఖ తరపున అమలువుతున్న పశుభీమా, గోకులాలు, నీటి తొట్టెల నిర్మాణం వంటి వివిధ పథకాల గురించి వివరించారు. అనంతరం దాణా కోసం రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని, డబ్బు చెల్లించిన పాడి రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా దాణా పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ హనుమంతు, మాజీ జడ్పీటీసీ విజయకుమార్, శివానంద, రామస్వామి, జుంజురాంపల్లి సర్పంచ్ వన్నూరుస్వామి, మఠం మంజునాథ, ఓబన్న తో పాటు రైతులు, పశునవంర్ధక శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## వాటే ప్లానింగ్.. ఎవరికి "రీ "ఛార్జ్.. షిట్!?


**అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్వర్క్ ):**

వాట్ ఏ ప్లానింగ్. అనంతనగరంలో నగరపాలక సంస్థనా మజాకా. ఆ కాసుల కోసం అనధికారికాన్ని వారే ప్రోత్సహిస్తారు. మళ్లీ వారే మరోలా కోర్టు నుండి నోటీసు పంపి ముప్పేట దాడి చేస్తారు. ఒక్కో అనధికారిక బహుళ భవంతికి ఒకే నోటీస్ ఆ కోర్టు నోటీసు విలువ రూ, 30 -40 లక్షలపై మాటే. అంతా బాగుంది ఆ లెక్కంతా ప్రభుత్వ ఖజానాకి చేరుతుంది అని అనుకుంటున్నారా.. అయితే మీరు పప్పులో కాలేసినట్లే. అనంతనగరంలో ప్లానింగ్ కేరాఫ్ అవినీతి అక్రమాలు అన్నది ఇప్పటి మాట కాదు గత 20 యేళ్లుగా జనం నోట తడిచిన మాటే. ఒక్కో ఐదేళ్లు ఒక్కొక్క రకంగా ఈ ప్లానింగ్ విభాగంలో అవినీతి పర్వం కొనసాగింది. ప్రస్తుతం ఆ అవినీతి కాస్త ట్రెండు మార్చుకొని రీఛార్జ్ షీట్ పేరుతో ఏకంగా మున్సిపల్ కమిషనర్ సంతకాలను సైతం కొన్నింటిని ఫోర్జరీ చేస్తూనే, మరికొన్నింటిని ఆయా కమిషనర్లు బదిలీ అయిన తర్వాత ఆయా అనధికారిక భవంతుల యజమానులకు తాజాగా పంపుతూ ఉండడం విశేషం. ఇప్పటికే "మేజర్ న్యూస్ " పలువురు కమిషనర్ల సంతకాలను ఫోర్జరీ చేసిన చార్జ్ షీట్ల జిరాక్స్ కాపీలను సేకరించింది. ఈ వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఏ ఒక్కరి నోటి వెంట కూడా మాట రాకపోవడం గమనార్హం.ఓకే దెబ్బ రూ,10 కోట్లకు పక్కా ప్లానింగ్ అవును మీరు వింటుంది నిజమే. ప్రస్తుతం నగరపాలక ప్లానింగ్ విభాగంలో అవినీతి ట్రెండు మారింది. అనధికారిక భవంతుల నిర్మాణ సమయంలో రూ, లక్షల్లో మామూళ్లు వసూలుచేసి ఇప్పుడు మళ్లీ కోర్టు నుండి తప్పేమీ చేయలేదు ఆణిముత్యాలు అన్నట్లుగా నోటీసులు పంపుతూ ఒక్కొక్కరు 30- 40-80 లక్షలు కట్టాలని హుకుం జారీ చేస్తుండటం చూస్తే వాట్ ఏ ప్లానింగ్ ఎవరికి రీ"ఛార్జ్ షీట్ అన్న అనుమానం కలుగక మానదు.










ప్రభుత్వం మారిన అదే వకీల్ సాబ్, ఎమ్మెల్యే మేయర్ కమిషనర్ ప్రమేయంపై ఆరోపణ ప్లానింగ్ లో జరుగుతున్న వ్యవహారం చూస్తుంటే వారంతా ఒక్కటయ్యారా, అందువల్లే ప్రభుత్వం మారినా వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న వకీల్ సాబ్ నే కొనసాగిస్తున్నారా, ఆయన సలహాలు సూచనలు డీల్ లో భాగంగానే వారంతా వింటున్నారా? వారితో సత్సంబంధాలు ఉన్న అనంగు వర్గాన్ని వదిలేసి పలు అమాయకపు అనధికారిక భవంతుల యాజమానులను కేవలం డబ్బు కోసమే టార్గెట్ చేస్తున్నారా, అసలు మొత్తం అనంత నగరంలోని భవంతులకు వేసిన ఛార్జ్ షీట్స్ ఎన్ని అన్నది ఆఖరికి మీడియాకు కూడా బహిర్గతం చేయకుండా లోలోన సగానికి పైగా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారు అన్న బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఏసీబీ దాడులు చేసిన, విచారణ అనంతరం పలువురు అధికారులపై చర్యలకు ఉపక్రమిస్తున్నా ఇసుమంతైన ఆ ప్లానింగ్ అధికారులకు మున్సిపల్ ఉన్నతాధికారులకు భయం లేకపోవడం చూస్తుంటే ఒకింత ఆశ్చర్యం కలగక మానదు. పక్కా ఆధారాలతో "మేజర్ న్యూస్" వరుస కథనాలు ప్రచురిస్తున్న నిఘా దర్యాప్తు సంస్థల అధికారులు నిద్ర వస్తా వినకపోవడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. మరి ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఏ మేరకు స్పందిస్తారు అసలు ఆ ప్లానింగ్ లోని చార్జ్ షీట్ల లోగుట్టును కనీసం విచారణకైనా ఆదేశిస్తారా అన్నది వేచి చూడాల్సి ఉంది. మరో కథనంలో "మేజర్ న్యూస్" వాట్ ఏ ప్లానింగ్ ఎవరికి రీఛార్జ్ అన్నది స్పష్టంగా, ఈ ఛార్జ్ షీట్స్ లో ఏఏ భవంతిని వదిలేశారు, ఏ ఏ భవంతి నుండి లోలోన ఎంతెంత వసూలు చేశారు, కోర్టు మెట్లు ఎక్కుతున్న ఆ భవంతులు ఎన్ని, ఏ ఏ కమిషనర్ల సంతకాలు ఫోర్జరీ చేశారు అన్నది అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ అందరికీ తెలిసేలా వివరించే ప్రయత్నం చేస్తుంది.

### హంద్రీనీవా కాలవలో

## గంపెడు మట్టి తీయని వారా మాట్లాడేది..?

### అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసిపి ప్రభుత్వ హయాములో హంద్రీనీవా కాలవలో గంపెడు మట్టి కూడా తీయని మీరా మాట్లాడేది అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కి కౌంటర్ ఇచ్చారు. బుధవారం అనంతపురం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, ఏడిసిసి బ్యాంక్ అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలం నర్సా నాయుడులు మాట్లాడారు. హంద్రీ-నీవా కాలువ పనులు మీ ప్రభుత్వహయాంలో గంపెడు మట్టి తీశార? కిలోమీటర్ కాలువ నిర్మాణం పూర్తి చేశారా? 2014-19 లో జలదీక్ష పేరుతో కపట దీక్షలు చేసి.. అనంతరం అధికారంలోకి రాగానే హంద్రీనీవా కాలువకు ఏం గతి పట్టించారో అందరికీ తెలుసు అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే కాలువ పనులు మళ్ళీ మొదలుపెట్టి.. ఖరీఫ్ సీజన్ ప్రారంభించేనాటికి




పూర్తి చేయాలని కంకణం కట్టుకున్నారు. ఆమిద్యాల లిఫ్ట్ ఇరిగేషన్ లో రాకెట్ల, తదితర గ్రామాలకు పరిహారం చంద్రబాబు నాయుడు రెండు దఫాలుగా విడుదల చేశారు. నీకు, నీ కొడుక్కి కూడా పరిహారం అందింది నిజం కాదా.. విశ్వేశ్వరరెడ్డి అని దుయ్యబట్టారు. వాస్తవాలను చూసి మాట్లాడాలని రైతులను మభ్యపెట్టే మాటలు మానుకుంటే బాగుంటుందన్నారు. సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు గౌస్, ఏపీ రాష్ట్ర కురబ సాధికార సమితి సభ్యులు నారాయణస్వామి, కూడేరు మండల నాయకులు బొగ్గుల మురళి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో మాక్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి వారిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై భద్రతపరంగా బుధవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. కేంద్ర హెూంశాఖ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ వి.రత్న విమానాశ్రయంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ ను పరివేక్షించారు. డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్ఐలు మహేష్, వలి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. విమానాశ్రయంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు, వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు. దాడులుకు పాల్పడితే ఆ సమయంలో ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి, వివిఐపి లకు ఎలాంటి రక్షణ కల్పించాలి ప్రమాదం జరిగిన వెంటనే వారిని ఆంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కు ఎలా తరలించాలి , బాంబులు అమర్చిన ప్రాంతాన్ని డాగ్స్ స్క్వాడ్ ద్వారా గుర్తించి వాటిని ఎలా డిస్పోజల్ చేయాలి అనే విషయాలపై మార్క్ డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కలెక్టర్ తో పాటు, డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు, ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ కళ్యాణ్ ,సిఐలు, సునీత, సురేష్,ఆర్ ఐ లు, మహేష్,వలి, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్ఐలు లింగన్న, కృష్ణమూర్తి ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్, అన్ని శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి

### -హరీష్ బాబు.

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పేద ప్రజల సౌకర్యార్థం, ప్రభుత్వ, ప్రజల భవిష్యత్తు అవసరాల నిమిత్తం ప్రభుత్వం సేకరించిన భూములు అన్యాక్రాంతమైన, దౌర్జన్యంగా ఆక్రమించుకున్న వాటిని స్వాధీనపరచుకొని ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని రాష్ట్ర విద్యా వైద్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశించారని మండల రెవెన్యూ అధికారులకు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. స్థానిక కేజీ పాఠశాల సమీపాన ప్రజలకు నివేశ స్థలాలు, ఇతర అవసరాల నిమిత్తం గతంలో సుమారు 22 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించడం జరిగిందని, వాటిలో పేదలకు మంజూరు చేసిన నివేశ స్థలాలను, క్రీడా ప్రాంగణం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని, ప్రభుత్వ భవిష్యత్ అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పలువురు దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో అక్రమాలు గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి అక్రమాలను వెలికితీయడానికి సునిశిత దర్యాప్తు చేపట్టిందని అన్నారు. అనధికారి కంగా అక్రమంగా ఆక్రమిం చుకున్న స్థలాలను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని ప్రజా, ప్రభుత్వ అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఈ కాలనీలో జరిగిన అవకతవకలపై సమగ్ర నివేదిక రూపొందించి అందించాలని ఆయన ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందిని కోరారు. అనంతరం




స్థానిక ప్రభుత్వ ఆరోగ్య వైద్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, వసతులు పరిశీలించి ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా రోగుల అవసరాలు తీర్చడానికి తాగునీరు బోరు ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తేగా ఆయన ఈ విషయాన్ని ఎంపీడీవో దివాకర్ దృష్టికి తీసుకొని రాగా త్వరలోనే బోరు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యార్థం కొనుగోలు చేసిన భూములు అన్యాక్రాంతం కాకుం డా, ఎవరైనా ఆక్రమిం చుకున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు మాల పాటి రామకృష్ణ, గడ్డం ఓబిరెడ్డి, గంగాధర్ రెడ్డి, దాము, పోతుకుంట రాజు, పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా పర్యావరణానికే ముప్పు

### వందేళ్ల చెట్లను కాసుల కోసం చంపేస్తూ తరలిస్తున్నారు

**చెట్ల నాశనంతో పెరుగుతున్న ఎండలు**

**పచ్చదనాన్ని కాపాడుకునేందుకు ఉద్యమిస్తాం**

**ఎన్ హెచ్ ఆర్ కే అండ్ ఎన్ డెవలప్మెంట్ ట్రస్ట్ రాష్ట్ర కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి**



**అనంతపురం, మేజర్ న్యూస్:** యావత్ ప్రాణవాళికే జీవం పోసే వందేళ్ళ పచ్చటి మొక్కలను కాసుల కోసం చంపేస్తూ తరలిస్తున్నారని నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచురల్ డెవలప్మెంట్ ట్రస్ట్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేశారు..... ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అక్రమ కలప రవాణా యథేచ్ఛగా సాగుతోందనీ, నియంత్రించాల్సిన కొందరు ఫారెస్ట్ అధికారులు, రేంజర్లు టింబర్ డిపో యజమానులతో కుమ్మక్కై, ఎటువంటి పరిహారం చెల్లించకుండా విలువైన వృక్షాలను అక్రమంగా తరలిస్తున్నారని ఆయన ఆరోపించారు. సుబాబుల సాకుతో వేపచెర్ల, జీవి, మర్రి, తుమ్మ వంటి 20–30 ఏళ్ల వయసున్న చెట్లను నరికివేసి, టింబర్ డిపోలలో నిల్వ చేస్తున్నారనీ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈ స్టాక్‌లపై విజిలెన్స్ శాఖ తక్షణమే దాడులు జరిపి చర్యలు తీసుకోవాలని, సరైన పత్రాలు లేని కలప రవాణా వాహనాలను తక్షణం సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోనే రెండో అత్యంత కరువు ప్రాంతంగా పేరుగాంచిన ఉమ్మడి అనంత పురం జిల్లాలో వృక్షాలను అక్రమంగా తరలిం చడం పట్ల పర్యావరణ ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కలపను కర్ణాటక లోని పేపర్ మిల్లులకు, సరిహద్దు ప్రాంతాలకు ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తు న్నారని ఆరోపించారు. ఆ శాఖ అధికారులకు పక్కగా సమాచారం అందుతున్న ఫారెస్ట్ అధికారులు దీనిని పట్టించుకోక పోవడం అనేక అనుమానాలకు తావిచ్చేలా ఉందన్నారు. కొందరు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు, టింబర్ డిపో యజమానులు కలిసి ఈ అక్రమ దందా నిర్వహిస్తున్నారని, రైతులకు డబ్బు ఆశ చూపి, వారి పొలాల్లోని చెట్లను తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా ఇప్పటికే అనంతపురం జిల్లాలో ఉష్ణోగ్రతలు 2–4 డిగ్రీల సెల్సియస్ పెరిగాయనీ, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, ఉమ్మడి అనంతపురం జిల్లా రాజస్థాన్‌లా మారే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అక్రమ కలప రవాణాను అరికట్టకపోతే పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని జగదీశ్వర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, అక్రమ కలప రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇలాగే కొనసాగితే త్వరలో శాంతియుత ఉద్యమాలు చేపడుతామని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందనీ అవసరమైతే అన్ని వర్గాలను కలుపుకొని శాంతియుత ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని తెలియజేశారు.

## ఆర్యవైశ్య మండల నూతన సంఘం ఎంపిక.



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం ముదిగుబ్బ మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా సూర్యనారాయణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా అంబటి హరినాథ్ గుప్తా, ఉపాధ్యక్షులుగా జనార్ధన గుప్తా, యువజన సంఘం అధ్యక్షులుగా మహేష్ కుమార్, మహిళా మండలి అధ్యక్షులుగా భాగ్యరేఖలు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ పొలిటికల్ చైర్మన్ వంక దారి వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ భవాని శంకర స్వామి ప్రాణ ప్రతిష్ట



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దొరికిల్లు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నూతనం గా నిర్మించిన దేవాలయం లో బుధవారం శ్రీ భవానీ శంకర్ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట. శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలను గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మ శ్రీ రఘునాథ శాస్త్రి ఆధ్వర్యంలో వేద పండితులు రవితేజ భరత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హెూమాలు, విగ్రహం ప్రతిష్ట, యంత్ర స్థాపన, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామివార్లను భక్తిశ్రద్ధలతో సందర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## అర్ధరాత్రి విలువైన ఆభరణాలు దోచేస్తున్న దొంగలు



**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండల వ్యాప్తంగా దొంగలు రెచ్చిపోతున్నారు. దొరికిన కాడికి దోచుకొని వెళ్ళిపోతున్నారు. దొంగతనాలు చేసి పరిగి మండలంలో కోడిగేనహళ్లి బిందునగర్ పరిగి ఏరియాల్లో ఇటీవలీ కాలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. ఎటు చూసినా హైవే దగ్గరగా ఉండటంతో దొంగలించి సొమ్ము తీసుకొని వెళ్ళిపోతున్నారు. వివరాల్లోకి వెళితే పరిగిలోని 90స్ కాలనీలో రామకృష్ణ ఇంటిలో 50,000 నగదు 4తులాలు బంగారు ఆభరణాలు మంగళవారం అర్ధరాత్రి 2గంటల సమయంలో ఇంటిలో ఎవరు లేకపోవడంతో ఒక్కసారిగా ఇంటిలో చోరబడి బీరువాని పగలగొట్టి అందులో ఉన్న ఆభరణాలు దోచుకుని వెళ్ళిపోయారు. ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల మేరకు బాధితులు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా వేలిముద్రలు సేకరించామని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అనంతరం వేసవికాలంలో విహారయాత్రలకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వీలైనంతవరకు ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు అమర్చుకోవాలని తెలిపారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ



**అగళి మేజర్ న్యూస్:** అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా డీఎం అండ్ హెచ్ ఓ ఫైరోజా బేగం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ల్యాబ్, ఫార్మసీ, లేబర్ రూమ్ లను పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మందులు తదితర విషయాలపై ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అన్ని మందులు అందుబాటులో ఉంచామని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్య ఆరోగ్యశాఖలో అమల వుతున్న కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివానంద,గాయత్రి, పి హెచ్ ఎన్ లక్ష్మీ దేవమ్మ, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో

# రైతులకు ఊరట

**- క్రాప్ లోన్లపై వడ్డీ రాయితీకి యూనియన్ బ్యాంక్ అంగీకారం**



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులు తమ క్రాప్ లోన్లను రెన్యువల్ చేసేందుకు యూనియన్ బ్యాంకుకు వెళ్లగా, బ్యాంకు అధికారులు అసలుతో సహా మొత్తం చెల్లించాలని ఆదేశించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు సాకే లక్ష్మన్న వెంటనే స్పందించారు. అనంతసాగరం, ముస్తూరు, ఎర్రాయపల్లి, మాల్యవంతం తదితర గ్రామాల నుంచి వచ్చిన రైతులను వెంటబెట్టుకుని వారు నేరుగా బ్యాంకు అధికారులను నిలదీశారు. అనంతరం, రైతు సంఘం నాయకులు యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ మేనేజర్ సరోజ్ ఠాగూర్ ఫోన్ ద్వారా పరిస్థితిని వివరించారు. రైతుల సమస్యను అర్థం చేసుకున్న రీజినల్ హెడ్ మేనేజర్ గంట వ్యవధిలోనే బత్తలపల్లి యూనియన్ బ్యాంకుకు చేరుకున్నారు. ఆయన రైతులతో మాట్లాడి, వారికి పావలా వడ్డీ వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, రైతులు పూర్తి రుణం చెల్లించాల్సిన అవసరం లేదని, కేవలం వడ్డీ చెల్లించి లోన్‌ను రెన్యువల్ చేసుకోవచ్చని సూచించారు. రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆయన అక్కడి నుంచి వెళ్లారు. దీంతో ఆందోళనలో ఉన్న రైతులకు ఊరట లభించింది. రైతు సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు బ్యాంకు అధికారుల స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో అండగా నిలవాలని వారు కోరారు.

# కేతిరెడ్డి.. ఇన్నాళ్లు ఆర్డిటి సేవలు గుర్తుకు రాలేదా?

**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ రావు ఫైర్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఇన్నాళ్లు ఆర్డిటి సేవలు ఏమిటో తెలిసి కూడా మౌనం పాటించి ఇప్పుడు రోడ్డుపైకి రావడంలో ఆంతర్యం ఏమిటంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పై మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాంతంలో 55 సంవత్సరాలుగా నిరుపేదలకు వైద్య, విద్య, ఉపాధి, మహిళా సాధికారత వంటి రంగాల్లో సేవలందిస్తున్న రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ) సంస్థకు విదేశీ విరాళాల స్వీకరణకు అవసరమైన ఎఫ్‌సీఆర్ఏ (ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్) పునరుద్ధరణ నిలిపివేయబడింది అన్న విషయం రాష్ట్ర అందరికీ తెలిసిన విషయమే..ఈ నేపథ్యంలో, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి గత కొన్ని నెలలుగా మౌనంగా ఉంటూ, బుధవారం బత్తలపల్లి లో ర్యాలీ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వారు హరీష్ బాబు విమర్శించారు. ప్రస్తుతం ఆర్డీటీకి మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తూ, సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తున్నారు కదా... అయితే, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ నిలిపివేయబడినప్పుడు నీవు ఎందుకు స్పందించలేదు? వారు మరోసారి గుర్తు చేశారు. . ఆర్డిటి విషయమై ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కూడా చర్చిస్తున్నట్లు వారు తెలిపారు. ఆర్డిటి సంస్థ ప్రజలందరికీ అని, ఇందుకు ఎన్డీఏ ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు

**- ఆర్యవైశ్య సంఘము, వాసవి ఆలయ కమిటీ, అనుబంధ సంస్థలు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కెపిటి వీధిలోగల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలోవాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘము, వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ కమిటీ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఉదయం 5:30 నుంచి సాయంత్రం 6:30 గంటల వరకు అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, గణపతి పూజ, నవగ్రహ ఆరాధన, కలశ స్థాపన పంచామృతాభిషేకం, పాండురంగ స్వామి దేవాలయం నుండి మంగళ వాయిద్యాలతో వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలచే కలశములు ఊరేగింపుగా ఆలయమునకు చేరి, వాసవి మాత ఉత్సవ విగ్రహానికి పాలాభిషేకం, శాశ్వత ఉభయదాతలచే వాసవి మాత హోమం, భక్తి గీతాలాపన, ఉయ్యాలోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద న్నారు. తదుపరి ఉయ్యాలోత్సవ పూజకు శాశ్వత ఉభయ దాతలుగా వాసవి మహిళా మండలి వారు వ్యవహరించడం జరిగింద న్నారు. అదేవిధంగా వాసవి జయంతి వేడుకలకు పరోక్షంగా ప్రత్యక్షంగా పరోక్షంగా నగదు, వస్తు రూపేనా ఇచ్చిన వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి దాదాపు 4,000 మంది పైగా ఆర్యవైశ్య కుల బాంధ వులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం, వాసవి మహిళా మండలి, వాసవి భజన మండలి, వాసవి నగర సంకీర్తన బృందం తదితర అనుబంధ సంస్థలు పాల్గొన్నారు.

రామగిరిలో ఘనంగా

## ముత్యాలమ్మ , దుర్గమ్మ జాతర..

రామగిరి మేజర్ న్యూస్ రామగిరి లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ముత్యాలమ్మ జాతరను కూడా రెండు రోజులు పాటు రామగిరి ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దుర్గమ్మ ఉత్సవ పల్లకిని ఊరంతా ఊరేగిం చారు. భక్తులతో రామగిరి కిటకిటలాడింది . ప్రతి ఏటా సాంప్రదాయంగా అమ్మవారికి ఒడి బియ్యాన్ని సమర్పించి, రామగిరి ని అమ్మవారు పుట్టినిల్లుగా భావిస్తారని భక్తులు తెలియజేశారు.



## వేసవి శిక్షణ

## కార్యక్రమాల తనిఖీ

**-ముఖ్య కార్యదర్శి రమ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో 9వ రోజుఉచిత వేసవి శిక్షణ శిబిరాలు గ్రంథాలయ ముఖ్య కార్యదర్శి రమా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రమ మాట్లాడుతూ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణా శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బాట వేయాలని తెలిపారు. అనంతరం వెన్నెల టీచర్ చే తెలుగు కథలు చెప్పడం ఇంగ్లీష్ గ్రామర్ పిల్లలకు బోధించడం జరిగిందన్నారు. ధ్యాన యోగం కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని , విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యా ఘర్ పథకంపై సమావేశం



**ధర్మవరం మేజర్ న్యూస్:** పీఎం సూర్యఘర్ పథకంపై బుధవారం ఆర్డీఓకార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ట్రాన్స్‌కో డీఈలు, బ్యాంక్ మేనేజర్లు, తహసీల్దార్లు ఉన్నారు. ఈ సందర్భంగా పథకంలో గల పలు అంశాలు, ప్రభుత్వం అందించే సౌకర్యాలు, సబ్సిడీలు, సోలార్ ప్యానల్లను ఇంటి పైకప్పుపై అమర్చడం వల్ల పర్యావరణంపై పడే కాలుష్యాన్ని తగ్గించడంలో మనపై బాధ్యత ఉంటుందని ఆర్డీఓ తెలిపారు. రాబోవు కాలంలో కేవలంగ్రీన్ ఎనర్జీ మాత్రమే వాడుకలో ఉండవచ్చన్నారు.

## రెండో విడత రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు త్వరగా చేపట్టండి

**-డీఆర్ఎంచంద్రశేఖర్ గుప్తా**




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రైల్వేస్టేషన్‌ను బుధవారం గుంతక ల్లు రైల్వే డీఆర్ఎం చంద్రశేఖ రగు ప్తా, సీనియర్ డివిజనల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ కుమార్ లు తనిఖీ చేశారు. రైల్వేస్టేషన్‌లో జరుగుతు న్న రెండవ విడత పనులను పరిశీలించి పనుల గురించి రైల్వేఎస్ఎం చల్లా నరసింహానాయుడును అడిగితెలుసుకున్నారు. అనంతరం విశ్రాంత గది, లోకోపైలెట్, గ్రాడ్లు గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర కలగకుండా రెండవ విడత అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకుండా సత్వరమే ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆయన స్టేషన్ మాస్టర్ ఆయన ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి గుంతకల్లుకు వెళ్లారు.

## రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్



**ధర్మవరం మేజర్ న్యూస్:** కశ్మీర్ పహల్గాం ఉగ్రవాదుల దాడి తరువాత పాక్తో పెరుగుతున్న ఉద్రిక్తత కేంద్రానికి సంబంధించిన కేంద్రం ప్రజల భద్రతను సన్నద్ధతను పరీక్షించే మార్చ్ బుధవారం ధర్మవరం రైల్వేస్టేషన్‌లో అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మహేష్, తహసీల్దార్సటరాజ్, రైల్వే ఎస్ఎం చల్లా నరసానాయుడు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, జీఆర్పీఎఫ్‌లు మార్చ్‌లో ఉన్నారు. ఒక వేళ పాకిస్తాన్ మనపై ప్రతి దాడి చేస్తే ఆ సమయంలో ప్రజలు ఎలా స్పందించాలో ఈ మాక్‌డ్రిల్స్ ద్వారా అవగాహన కల్పించారు.ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా రక్షించుకోవాలి, ప్రమాదాల బారిన పడితే వైద్యులు ప్రథమ చికిత్సలు తదితర వాటిని మాక్ డ్రిల్స్ ద్వారా చేసి చూపించారు. బుధవారం తెల్లవారు జామున ఆపరేషన్ సింధూరాలు పాకిస్తాన్ పై మనవాళ్లు యుద్ధం చేసి కొందరు ఉగ్రవాదులను హతమార్చి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ రాజు, జిఆర్పి ఎఫ్ సి ఐ అశోక్ కుమార్, బిఆర్ ఓ రవి శేఖర్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

## ఆరాధన ఉత్సవాలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీజగద్గురువు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలను ప్రతి ఏటా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలకు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. రెండురోజుల పాటు ఈ ఆరాధన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కుమారుడు నీలిమ, కె అశోక్ కుమార్ ఆచారి మరియు కుటుంబం సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధి దశమి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం కాలజ్ఞానం బోధకుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం తమ తల్లిదండ్రులు స్వర్గీయ వరలక్ష్మి స్వర్గీయ ఎర్రిస్వామి ఆచారి కాలం నుండి ఆనవాయితీగా వస్తున్నట్లు వారు తెలిపారు. మండల ప్రజలు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి వారి ఆరాధన కల్యాణ మహోత్సవాన్ని తిలకించాలని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భక్తులకు అన్నదానం చేపడుతున్నట్లు నిర్వాహకులు అశోక్ కుమార్ ఆచారి తెలిపారు.

## కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలి.

### సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్

హిందూపురం మేజర్ న్యూస్: కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న చట్టాలపై కార్మికులు మరింత అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జ్ డి.వెంకటేశ్వర్లు నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆటో నగర్ లో కార్మిక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా లోక్ అదాలత్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. దేశంలో మూడు వేలకు పైగా చట్టాలు ఉండగా వాటిపై అందరికీ అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతం కంటే ప్రస్తుతం పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయన్నారు. గతంలో చట్టం గురించి తెలుసుకోవాలంటే స్థానాలకు వెళ్లాల్సి ఉండేదని, అయితే ప్రస్తుతం న్యాయస్థానాలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల వద్దకే వెళ్లి అవగాహన కల్పిస్తున్నారు జరుగుతోందన్నారు. ఈ మార్పు ఎంతో శుభ పరిణామంగా న్యాయమూర్తి చెప్పారు. కార్మికులు ఆరోగ్యం పై జాగ్రత్త వహించడంతోపాటు కచ్చితంగా భద్రత ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి కార్మికుడికి బీమా సౌకర్యం ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుతం తక్కువ ప్రీమియంతో అనేక బీమా సంస్థలు పాలసీలు అమలు చేయడం జరుగుతుందని, ఆదాయ వనరులకు అనుగుణంగా బీమా సౌకర్యం



పొందితే భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని తెలిపారు. న్యాయవాది రవిచంద్ర మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం పూర్తిగా యాజమాన్యాల పైనే ఉంటుందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలకు అనుగుణంగా యాజమాన్యాలు పనిచేసే ప్రాంతాల్లో కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలా కల్పించని పక్షంలో కార్మికులు నేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయం పొందవచ్చని తెలిపారు. అదే విధంగా ఆర్థిక ఆదాయం తక్కువగా ఉన్న వర్గాలకు న్యాయస్థానాలు ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని తెలిపారు. సామాజిక, వ్యక్తిగత సమస్యలను మండల న్యాయ సేవ సంస్థ దృష్టికి మండల న్యాయ సేవ సంస్థ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మురళి, మనోహర్, గురునాథ్, దివ్య, అంజనమ్మ, లోక్ అదాలత్ సిబ్బంది శారద, ఆటోనగర్ యూనియన్ ప్రతినిధులు అంజాద్, హసీబ్, నూర్, హఫీజ్, సమీవుల్లా, వెంకటేష్, నాసిర్ అహ్మద్, సతీష్, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో లోతు దుక్కులు ... బహుళ ప్రయోజనాలు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : వేసవి లోతు దుక్కులు బహుళ ప్రయోజనాలు అని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. వేసవిలో తొలకరి వర్షాలు పడిన వెంటనే లేదా ఐదు లేదా ఏడు రెక్కలు బాతు కాళ్ళ నాగలితో గాని లోతు దుక్కులు చేసినట్లయితే వేసవిలో కురిసిన వర్షపు నీరు అంతా భూముల్లోకి ఇంకి పోతుంది.అంతేకాకుండా మొండి జాతి కలుపు మొక్క లైన తుంగ, గరిక వేర్లు, దుంపలు ఎండ వేడిమికి గుర్తె చని పోతాయి. అంతేకాకుండా తెగుళ్లు చీడ పీడలు నివారించవచ్చన్నారు. చిజిల్ నాగలితో పొలంలో ప్రతి రెండు మీటర్లకు సుమారు రెండు అడుగుల లోతు వరకు లోతు దుక్కి వాలుకు అడ్డంగా దున్నకుంటే భూమి లోపలి గట్టి పొర పగిలి, వర్షపు నీరు ఎక్కువగా నిల్వ చేసుకోవచ్చు. ఒకవేళ వాలుకు అడ్డంగా కాకుండా వాళ్లకు అనుకూలంగా దున్నితే సాళ్ల వెంట వర్షపు నీరు పరిగెత్తి సారవంతమైన మట్టి అంతా వరవడికి గురిచేసి భూమిని నిస్సారంగా తయారు చేస్తుంది. కనుక లోతు దుక్కుల వలన నేలలోని నీరు ఇంకని పొరలు తొలగిపోయి, నీరు ఇంకే గుణం పెరుగుతుంది. దీనివలన భూమిపై పడిన ప్రతి వర్షపు నీటి బిందువు అక్కడి కక్కడే ఇంకి నీరు పరిరక్షింపబడు తుంది. తద్వారా నేల కోతను కూడా నివారిస్తుంది. అంతేకాకుండా వర్షాధార పంటలు వివిధ కీలక దశల్లో బెట్టకు గురైనప్పుడు పంట వేర్లు లోతుగా పోవడం వలన నేల లోపలి పొరల్లో తేమను, పోషకాలు గ్రహించి బెట్టను తట్టుకునే శక్తి ని చేకూరుస్తుంది.

## అత్యంత భక్తిశ్రద్ధలతో వాసవి జయంతి వేడుకలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఆర్యవైశ్యుల కుల దేవత వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్యులు ప్రతి ఇంటా ప్రత్యేకంగా అలంక రించి పూజలు నిర్వహించి, కలశాలను మహిళలు స్థాని క హరిహర దేవాలయం నుండి అమ్మవారి శాల వరకు భగవన్నామ స్మరణతో, ఊరేగింపుగా. అమ్మవారి శాలకు చేరుకొని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీర్థప్రసాదాలు అందజేశారు.

## భూసార పరీక్షలు చేయించుకోండి



అగళి మేజర్ న్యూస్ : మండలంలోని రైతు పొలాలలో మట్టి నమూ నాలను సేకరించి, భూసార పరీక్షలు చేయబడుతు న్నామని ఏవో శేఖర్ నాయక్ తెలిపారు. మండలంలోని 11 రైతు సేవ కేంద్రం పరిధిలో అధికారులు రైతుల నుండి భూమి మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. కాబట్టి భూసార పరీక్షలు చేయించుకోదలచిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించి వారి వారి పొలంలో నుండి మట్టి నమూనాలు తీయించి భూసార పరీక్షా కేంద్రాలకు పంపి పరీక్షించి రైతు పొలంలో భూసారము ఎంతవరకు ఉన్నదని తెలుసుకోవచ్చన్నారు. అవసరమైన ఎరువులు ఏవి వాడాలి తెలియజేయబడునని ఏవో శేఖర్ నాయక్ తెలిపారు తద్వారా రైతులు ఎరువుల యాజమాన్యంలో అధిక ఖర్చును తగ్గించుకొని తక్కువ పెట్టుబడి తో లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని ఏవో శేఖర్ నాయక్ తెలియజేశారు.

## మడకశిర పట్టణంలో వైభవంగా నిర్వహించిన వాసవి జయంతి ఉత్సవాలు..



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి జయంతి పండుగ సందర్భంగా..బుధవారం రోజు మొదటగా 102 గోత్రములకు చిహ్నముగా 102 అడుగుల అమ్మవారి పతాకమును భక్తాధు ల నడుమ పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుతో వెళ్లడం జరిగినది అనంతరం ప్రతి ఇంటి నుండి వాసవి అమ్మవారికి ప్రత్యేక పుష్ప లంకరణతో తయారుచేసిన జ్యోతులను ఆలయం వరకు వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించి అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించడం జరిగినది వాసవి అమ్మవారి జయంతి వేడుకలకు విచ్చేసిన భక్తాదులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది.ఈ కార్యక్రమానికి మడకశిర ఆర్యవైశ్య సంఘం మహిళలు పురుషులు పెద్దలు చిన్నారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## రొళ్ల లో ప్రైవేట్ ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు..



రొళ్ల మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా రొళ్ల మండల పరిధిలో గల జిజి, హట్టిలో అతి సారవ్యాధి సోకి అమూల్య అను పది సంవత్సరాల బాలిక ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ.. మంగళవారం రోజు మృతి చెందింది.ఈ ఘటనపై దర్యాప్తు జరిపి పూర్తి వివరాలు సేకరించిన అధికారు లు, ఆర్,గిరియప్ప, వీఆర్‌వి, సందీప్, ఇతర అధికారులు కలిసి బుధవారం రోజు వైద్యం అందించిన ఆర్ఎంపీ డాక్టర్ పై రొళ్ల పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఆసుపత్రి సీజ్ చేసినట్లు డీఎంహెచ్ఓ,ఫైరోజ్ బేగం తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు సీమంతం



కదిరి, మేజర్ న్యూస్: కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో గర్భవతులు ఆహ్వానం పలికి సీమంతం కార్యక్రమం నిర్వహించారు. కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు అంగన్వాడి కేంద్రం నందు సామాజిక వేడుక కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు సూపర్వైజర్ మమత, లక్ష్మి తెలియజేశారు. బాలికలకు ఎదురయ్యే సమస్యల తో పాటు బాల్య వివాహాలు జరగకుండా తీసుకోవాల్సిన ఆవశ్యకతపై సిడిపిఓ వివరించడం జరిగింది. ఈ సందర్భంగానే అంగన్వాడి కేంద్రం చెప్పవత్తులకు ఆహ్వానం పలికి వారికి సీమంతం చేసి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదు గుదల, పోటీ తత్వం, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై కార్యక్రమంలో పాల్గొ న్న మహిళలకు బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పైన స్పందించిన సిడబ్ల్యుసి మెంబర్ మాజీ మంత్రి రఘువీరా...



మడకశిర రూరల్ మేజర్ న్యూస్: పాకిస్తాన్ తీవ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్ చేసిన రఘువీరారెడ్డి అనంతరం భారత ఆర్మీకి మద్దతు తెలుపుతూ గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు ఇందులో భాగంగా నీలకంఠాపురం గ్రామంలో గల నీలకంఠాపురం దేవస్థానం లో యాగశాలలో ఆలయ అర్చకులు శత్రునాశన ప్రత్యేక హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి తో పాటు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన వేడుకలు..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని మామిళ్ళ కుంట క్రాస్ సమీపంలో గల శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన వేడుకలు ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా బుధవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆరాధన వేడుకలను నిర్వహించారు. పుట్టపర్తి మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గోపాలచారి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వైశాఖ శుద్ధ ఏకాదశి రోజున శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి లోకి వెళ్ళగా అప్పటినుంచి వైశాఖ ఏకాదశి రోజున ఆరాధన వేడుకలు జరగడం సాంప్రదాయంగా వస్తోంది. అందులో భాగంగా బుధవారం ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి దంపతుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన డాక్టర్ బత్తల హరి ప్రసాద్



కదిరిటౌన్, మేజర్ న్యూస్: వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ కలిశారు.ఈ సందర్భంగా డాక్టర్ బత్తల హరిప్రసాద్ జగన్మోహన్ రెడ్డిని సన్మానించి, శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిమను అందజేశారు.

## కదిరి డీఎస్పీ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు



కదిరి, మేజర్ న్యూస్ : జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం కదిరి ఆర్డీవో వి వి ఎస్ శర్మ, కదిరి డి.ఎస్.పి శివ నారాయణ స్వామి ఆధ్వర్యంలో ఆ రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. పాకిస్తాన్ యుద్ధ సన్నాహక కార్యక్రమం మొదలయ్యే ఆస్కారం ఉందని అందులో భాగంగానే పట్టణంలోని రైల్వే స్టేషన్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ సిఐ వీవీ నారాయణరెడ్డి, ఎంపీడీవో, ఫైర్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు లు పాల్గొనడం జరిగింది.

## క్రీడాకారులకు క్రికెట్, వాలీబాల్ కిట్ అందజేత



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని మిట్ట పల్లి గ్రామానికి చెందిన ( యూత్) క్రీడాకారులకు బుధవారం వాల్మీకి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, టీడీపీ నాయకురాలు నాగవేణి క్రికెట్ కిట్ వాలీబాల్ కిట్ ను అందించారు. నాగవేణి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో క్రీడల్లో మంచి విజయాలు సాధించాలని, మండలానికి మంచి పేరు తీసుకురావా లని యూత్ క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేయడం జరిగిందని తెలియ జేశారు. అలాగే యువతను అభినందించారు. రానున్న రోజుల్లో మీకు ఇంకా మంచి సపోర్ట్ చేస్తానని పేర్కొన్నారు.

# పియం సూర్య ఘర్ పథకానికి దరఖాస్తులు స్వీకరించాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్**: పియం సూర్య ఘర్ పథకానికి శ్రీ సత్యసాయి జిల్లా నుంచి 65,000 దరఖాస్తులు స్వీకరించాలనే లక్ష్యం గా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పీఎం సూర్య ఘ తో పాటు వివిధ పథకాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించారు.

పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారుఎస్సి,ఎస్టి లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2.90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎస్టి, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఈపథకం అమలుతో వారికి మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు.బిసి వర్గాలకు 2 కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూ.లను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించవచ్చునన్నారు. ఇళ్ల కప్పులపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయడానికి 40% వరకు ప్రభుత్వం రాయితీస్తుందన్నారు ఎమ్మెల్యేలు,



ఆర్డిఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, డిఇఇలు, తహశీల్దార్లు, ఎపిఎం, ఎంఇపిఎంఎ మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాస్థాయి, నియోజకవర్గ స్థాయిలో సమావేశంలో నిర్వహించుకోవాలని తెలిపారు. డ్వామా ఆధ్వర్యంలో పశువుల తొట్టిలు, ఫారం పాండ్స్, పశువుల షెడ్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.


## జనం కోసమే


సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# జిల్లా అభివృద్ధిలో ఆర్డిటిది ప్రత్యేక పాత్ర

**-నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం**
**-ఆర్ డి టి కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ని కొనసాగించాలి**
**-ఆర్డిటిని కాపాడుకుందాం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**: ఆర్ డి టి సంస్థను కాపాడుకునేందుకు అందరూ చేయి చేయి కలిపి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని జిల్లా కలెక్టరేట్ ఎదుట గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు నగర మేయర్ తన సంఘీభావాన్ని బుధవారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచిన గొప్ప మహోన్నతమైన సంస్థ ఆర్డిటీ సంస్థని కొనియాడారు. జిల్లా అభివృద్ధిలో ఆర్డిటి సంస్థ దీప పాత్ర అని తెలియజేశారు. విద్య వైద్యం, క్రీడలు, వ్యవసాయం, మహిళా సాధికారత తో పాటు పేద ప్రజల గుండెచప్పుడుగా జిల్లాలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించేందుకు పెద్ద ఎత్తున అనుమతి అందించాలని కోరారు. దానిని క్రమబద్ధీకరించి జిల్లాలో ఆర్డిటి సంస్థకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరించకుంటే తాము ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అందరూ కలిసికట్టుగా ఆర్డిటిని రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో అన్ని వర్గాల వారికి అండగా నిలిచి వారికి ఆర్థికంగా బలోపేతాన్ని అందించిన గొప్ప సంస్థ అని కొనియాడారు. క్రీడా పరంగా జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలన్న వారి చలువతో కొనసాగించే పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల మందులను అందించి జాతీయస్థాయిలో ప్రత్యేక అవార్డును ఆర్డిటి సంస్థ పొందిందని తెలిపారు. అదేవిధంగా నాదల్ టెన్నిస్ అకాడమీ ద్వారా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఈ సంస్థ ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. రంజి ట్రోఫీ, దులీప్ ట్రోఫీ వంటి అత్యుత్తమ క్రికెట్ క్రీడా కార్యకలాపాలను నిర్వహించే సత్తా ఉన్న సంస్థను మనమంతా కలిసికట్టుగా ఉండి జిల్లా నుంచి వెళ్లిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ సంస్థకు సంబంధించి ఎలాంటి ఉద్యమానికైనా తామంతా సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఆర్డిటి సంస్థకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆర్డిటి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ లు కొనసాగించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో చామలూరు రాజగోపాల్ ,సాకే హరి, నాగ రత్నమ్మ, బి కే ఎస్ ఆనంద్, గోవింద్ ,వాల్మీకి హరి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు అనిల్ కుమార్ రెడ్డి, కమల్ భూషన్, మదని ఇసాక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడు అల్లూరి పోరాటం.. తరతరాలకు స్ఫూర్తిదాయకం

**-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో ఘనంగా శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు...**
**-జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన పోలీసులు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్,** స్వాతంత్ర్య సమర యోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డీఎస్పీ మాట్లాడుతూ బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు గారి పోరాటపటిమను కొనియాడారు. బ్రిటిష్ వారి నిరంకుశ చర్యలు వలన ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను పరిశీలించి ప్రజలను చైతన్య పరిచి విప్లవానికి నాంది పలికాడన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల వయసు లోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అని, ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమన్నారు. ఆయన దేశభక్తి స్ఫూర్తి, భారతీయ జాతీయవాదం జ్వాలలను రేకెత్తించిందని, దేశంలో బ్రిటిష్ పాలకుల దోపిడీ, దురాగతాలు, దమనకాండలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టేందుకు అనేకమందిని ప్రేరేపించిందని గుర్తుచేశారు. సీతారామరాజు గారు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం ఏ.ఓ రవిరాంనాయక్, ఆర్ ఐ పవన్ కుమార్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, ఆర్ ఎస్ ఐ మగ్బూల్, ఏఆర్ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బండిశూాల ఉత్సవాలు ప్రారంభం



**పామిడి, మేజర్ న్యూస్:** మండలంలోని రామరాజుపల్లిలో వెలసిన సుంకులమ్మ, ముత్యాలయ్య బండిశూాల ఉత్సవాలు బుధవారం ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో స్వాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కాతమ్ముళ్లు అయిన సుంకులమ్మ, ముత్యాలయ్యను ప్రత్యేకంగా అలంకరించారు. మేళతాళాలతో చిలకమ్మ పల్లకిలో స్వాముల వారి ఉత్సవ విగ్రహాలను రథో త్సవం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఆనందోత్సాహాల నడుమ ఏడు కాండ్ల ఎద్దులతో బండిశూాల రథాన్ని లాగించి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పామిడి సీఐ యుగంధర్ తన సిబ్బందితో తగిన చర్యలు చేపట్టారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

# సబ్సిడీతో అందించే దాణా రిజిస్ట్రేషన్ చేసుకోండి..

**-మండల పశువైద్యాధికారి రమేష్**



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలంలో పాడి పశువులు ఉన్న రైతులకు దాణాను 50% శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి రమేష్,, పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరువు సమయంలో పాడి పశువులు పోషణ భారంను తగ్గించడానికి దాణాను ప్రభుత్వ అందజేస్తుందని, 50 కేజీలు పశువులు దాన మొత్తం విలువ వెయ్యి పది రూపాయలు కాగా 50% సబ్సిడీతో అనగా 555 రూపాయలు తో 50 కేజీలు బ్యాగు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో మొదటి విడతలో ఒక్క రైతుకు ఒక బ్యాగు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. దాన కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రంలో ఉన్న అనిమల్ సిబ్బంది అసిస్టెంట్లను సంప్రదించి ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి రమేష్ తెలియజేశారు

# బాధిత కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం

**-టీడీపీ సభ్యత్వం అంటే కుటుంబానికి భరోసా**
**-పరిటాల శ్రీరామ్**





**ధర్మవరం మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టిడిపి కార్యకర్త మారుతీ కుటుంబానికి పరిటాల శ్రీరామ్ పార్టీ తరఫున అయిదు లక్షలు బుధవారం పంపిణీ చేశారు. ధర్మవరం రూరల్ మండలం రేగాటిపల్లి పంచాయతీలోని సీతారాంపల్లి గ్రామానికి చెందిన మారుతి జనవరి 11న రోడ్డు ప్రమాదంలో మరణించాడు. మారుతీ గత కొన్నేళ్లుగా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆయనకు సభ్యత్వం కూడా ఉంది. కార్యకర్త మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ బుధవారం మారుతి కుటుంబానికి సభ్యత్వ నమోదు ద్వారా వచ్చే ఇన్సూరెన్స్ అందేలా చొరవ తీసుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించి 5లక్షల రూపాయలు మారుతి సతీమణికి మంజూరైంది. ఈ నేపథ్యంలో బుధవారం పరిటాల శ్రీరామ్ ఈ చెక్కును మారుతి సతీమణికి అందజేశారు. మండల నాయకులు, గ్రామస్థులతో కలసి మారుతి ఇంటికి వెళ్లారు. అక్కడ ఆయన భార్య పిల్లలను పరామర్శించారు. 5లక్షల రూపాయల సాయం అందించడంపై ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. తన భర్త పార్టీలో ఎంతో కష్టపడి పని చేసే వారని.. మా కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తో పాటు పరిటాల శ్రీరామ్ అన్న ఎంతో ఇష్టమన్నారు. ఇప్పుడు తన భర్త మరణంలో పార్టీలో ఈ స్థాయిలో సాయం చేస్తుందనుకోలేదని ఆమె అన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం అంటే కుటుంబానికి ఒక భరోసా అన్నారు. కేవలం వంద రూపాయలు కడితే 2లక్షల రూపాయల సాయం అందేదని.. ఇప్పుడు దానిని 5లక్షలకు పెంచారన్నారు. ఒక రాజకీయ పార్టీలో కార్యకర్తలకు ఇన్సూరెన్స్ చేయించాలని నారా లోకేష్ చేసిన ఆలోచన ఇప్పుడు ఎన్నో కుటుంబాలను ఆదుకుంటోందన్నారు. దేశంలో అన్ని పార్టీలకు తెలుగుదేశం పార్టీని ఒక ఆదర్శంగా మార్చిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. చనిపోయిన మారుతి కుటుంబానికి పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోర్తి మహేష్ చౌదరి, భీమినేని విజయసారథి చౌదరి, చిగిచెర్ల రాఘవరెడ్డి, సుధాకర్ నాయుడు, నాగేందర్ రెడ్డి, విజయ్ చౌదరి, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత చమన్ సాబ్- పరిటాల శ్రీరామ్

**చమన్ సాబ్ ఘాట్ కు ఘన నివాళి ..**



**రామగిరి మేజర్ న్యూస్:** మరపురాని మహానేత చమన్ అని పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం రాయలసీమ రారాజు ,సీమాంధ్ర సింహం, పేదల పాలిట దైవం బీసీ ల సింహం బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి దివంగత నేత కీర్తిశేషులు చమన్ సాబ్ 7 వ వర్ధంతి సందర్భంగారామగిరి మండలం ఆర్ కొత్తపల్లి లో చమన్ కుటుంబ సభ్యులతో కలసి చమన్ సాబ్ ఘాట్ కు పరిటాల శ్రీరామ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చమన్ సాబ్ తన కుటుంబ సభ్యుల కంటే మా కుటుంబంలోనే ఎక్కువగా గడిపేవారు అని ఆయన మరణం మాకు తీరని లోటని, చమన్ సాబ్ లేని లోటు ఉమర్ తీరుస్తున్నాడు అని అన్నారు. ఎప్పటికి ఉమర్ వెంటే ఉంటాం చమన్ సాబ్ గారి ఆశయాలు కొనసాగిస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ మాట్లాడుతూ నాన్న గారిని నేను చూస్తూ పెరగలేదు ఆయన గురించి చెప్పేది వింటూ పెరిగాను ఆయనకి చెడ్డపేరు తీసుకురాకుండా ఆయన ఆశయసాధంకోసం కృషి చేస్తాం డాక్టర్ గా ఉంటూ అలాగే టీడీపీ పార్టీ కి కార్యకర్తలికి అండగా ఉంటూ ఆయన చేసిన సేవ కార్యక్రమాలను ముందుకి తీసుకెళ్తూ ప్రతి ఒక్కరికి అండగా ఉంటా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చమన్ సాబ్ సతీమణి, రామగిరి మాజీ ఎంపీపీ రమీజా బేగం, టిడిపి కార్యకర్తలు పరంధామ యాదవ్ టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ

**ప్రతి పౌరుడూ దేశ భద్రతకు భాగస్వామి కావాలి**

**-మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.**

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయాన్ని పురస్కరించుకుని బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా దేశ భద్రత కోసం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌ను ప్రజలకు వివరించి, దేశభక్తి భావాలను ప్రోత్సహించారు. ర్యాలీ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం మా బాధ్యత, అని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, యువత, మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ సమయంలో జాతీయ జెండాలు పట్టుకుని జై హింద్, భారత్ మాతా కీ జై వంటి నినాదాలు చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ ప్రజల్లో దేశభక్తి భావాలను రేకెత్తించింది. ర్యాలీ ముగింపు సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, భారత సైన్యం సాహసోపేతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటింది. ఈ విజయాన్ని ప్రజలతో పంచుకోవడం మా బాధ్యత, అని అన్నారు. అలాగే, దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ద్వారా ధర్మవరం ప్రజలు దేశ భద్రతపై తమ మద్దతును వ్యక్తపరిచారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తుందని హరీష్ బాబు తెలిపారు



# ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తాం

**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు తుంపర్తి పరమేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున మెరుగైన సేవలు అందిస్తామని ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన తుంపర్తి పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్జీవో హోంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తాను టిడిపి హయాంలో ప్రజలకు ఎటువంటి సేవలు చేయలేకపోయారని, నా ఇష్టంతో నేను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ఇందుకు సహకరించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, మాజీ ఎమ్మెల్యే చెన్నారెడ్డి కుమార్తె ఉమా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీని గ్రామీణ స్థాయి నుంచి పట్టణ సాయి వరకు అభివృద్ధి పరిచేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తదుపరి పహల్గామీలో మృతి చెందిన వారికి వారు సంతాపం తెలుపుతూ నివాళులర్పించారు. పాకిస్తాన్ కి బుద్ధి చెప్పేంతవరకు గట్టి చర్యలు చేపట్టాలని ప్రధానమంత్రి మోడీని కోరారు. అనంతరం ఆర్డిటి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనువెంటనే చర్యలు చేపట్టి ఆర్డిటి సంస్థను కాపాడాలని వారు కోరారు. ఆర్డిటి దేశంలోనే ప్రముఖ సేవలు అందించుటలో మంచి గుర్తింపు పొందిందని, వేలాదిమంది పేద ప్రజలకు వివిధ సేవలను అందిస్తోందని వారు గుర్తు చేశారు. అలాంటి ఆర్టీసీ సంస్థను నిర్వీర్యం చేయకుండా తిరిగి సేవలు అందించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. అట్లు కానీ ఎడల కాంగ్రెస్ పార్టీ ద్వారా ఉద్యమాలు, చర్చలు జరుపుతామని తెలిపారు. ఆర్డిటి ప్రజలకు ఆక్సిజన్ లాంటిదని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలు మద్దతు ద్వారా పార్టీకి న్యాయం చేసేలా పోరాటాలు సలుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, పతి, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష, హనుమ వాహనాలలో ఊరేగిన చెన్నకేశవుడు

**- ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం వారి బ్రహ్మోత్సవ వేడుకలు 4వ రోజు దాతలు, భక్తాదులు, ఆలయ ఈవో వెంకటేశులు, అడహక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం హనుమ వాహనం నకు అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, చక్రధర్ లు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలయం ప్రత్యేక అర్చనలు, పూజలు చక్కటి అలంకరణ గావించారు. వాహనానికి ఉభయ దాతలుగా పూక సత్యనారాయణ అండ్ సన్స్, బండారు శ్రీనివాసులు, దాసరి నిరంజన్ కుమార్ యాదవ్ అండ్ సన్స్, గాండ్ల రామాంజనేయులు అండ్ సన్స్, దాశెట్టి నారాయణస్వామి అండ్ సన్స్, లక్ష్మీ నరసమ్మ, జిల్లా చిన్న రామయ్య కుటుంబ సభ్యులు, రాచర్ల మునయ్య వారి కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం హనుమ వాహనం కు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉభయ దాతలుగా బండి వేణుగోపాల్ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం వీరి పేరిటన ప్రత్యేక పూజలు చేసి, వారిని చైర్మన్ ఘనంగా శాలువాతో సత్కరించారు. తదుపరి పట్టణ పురవీధుల గుండా ప్రత్యేకమైన వాహనంలో స్వామివారు ప్రజల దర్శనార్థం ఊరేగించారు. ఈ సందర్భంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల్ల పుల్లయ్య వారి శిష్య బృందం ఆలపించిన అన్నమాచార్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలతో పాటు పట్టణ పుర ప్రముఖులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులుగా చంద్రశేఖర్ రెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం సత్య సాయి జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులుగా టీ చంద్రశేఖర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి నుంచి నియామక ఆదేశాలు అందాయి. చెన్నే కొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి సంఘం తరఫున విద్యార్థుల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు. విద్యార్థుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కార మార్గానికి విశేష కృషి చేస్తుండడంతో ఫలితంగా జిల్లా అధ్యక్షునిగా నియామకం చేసినట్లు రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెడ్డి సంగం జిల్లా విద్యార్థి విభాగపు అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విద్యార్థుల సమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.






# నిందితులను అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని బుక్కపట్నం మండల పరిధిలోని నార్సింపల్లి తాండ సమీపంలో నాటు సారా తయారీ కేంద్రాలపై గత నెల 12వ తేదీన దాడులు నిర్వహించగా అందులో పారిపోయిన ఒక నిందితున్ని బుధవారం అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నార్సింపల్లి తండాకు చెందిన కె శ్రీరాములు నాయక్ను అరెస్టు చేసి రి మాండ్ పంపినట్లు తెలిపారు. ఇదివరకు పాత ముద్దాయిలు అనుమానితులను గుర్తించి 27 మందిని సంబంధిత తాసిల్దార్ ల వద్ద బైండ్వర్, చేసినట్లు తెలిపారు. బుక్కపట్నం మండలంలోని అరుణగిరి తాండ నార్సింపల్లి తండాలలో 13 మంది ని ఇన్వాల్వ్ చేసి 20 లీటర్ల నాటు సారా, 1695 లీటర్ల బెల్లం పూటను ధ్వంసం చేయడమైనదని నల్లమాడ మండలంలో గల రెడ్డి గుంట తండా, కొత్తపల్లి తండా గ్రామాల్లో దాడులు నిర్వహించి ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసి వారి నుంచి 23 లీటర్ల నాటు సారా, 30 కేజీల బెల్లం పూట స్వాధీనం చేసుకుని 620 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారులు సహకరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు మేరకు సిబ్బంది పుట్టపర్తి సర్కిల్ పరిధిలో ఎక్కడా నాటు సారా అక్రమ మద్యం రవాణా కాకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

## నారాయణ విద్యాసంస్థలంటే

# విద్యాశాఖ అధికారులకు భయమా?

### నారాయణ విద్యా సంస్థ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ పుస్తకాలతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలో బస్టాండ్ వద్ద ఉన్న నారాయణ పాఠశాల వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పుస్తక లతో వేల రూపాయల వ్యాపారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన తరగతులు కాకుండా నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు టెక్నో ఒలంపియాడ్ ఈ టెక్నో రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని ఒక గ్రూపుకు ఒక్కొక్క ఫీజు డేస్ కాలర్స్ కి 80 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు,, లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై జిల్లా విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదని మండిపడ్డారు,, జిల్లావ్యాప్తంగా అనుమతులు లేకుండా నడుపుతున్న నారాయణ విద్యా సంస్థలపై ఎంక్వైరీ చేసి అలాంటి విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ జూనియర్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా జెడ్ ఎఫ్ టి బి ఎంసెట్ ఇన్ 120 కోస్పార్కు సూపర్ చైనా రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసి లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం అటువైపు కన్నెత్తి చూడలేదని మండిపడ్డారు. డీఈఓ ఆర్ ఐ ఓ స్పందించి తక్షణమే నారాయణ విద్యాసంస్థలపై ఎంక్వైరీ కమిటీ వేసి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లాలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ముందస్తు అడ్మిషన్లు పుస్తకాల వ్యాపారంపై ఒక ప్రత్యేక కమిటీ వేసి విద్యాసంస్థలను తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చ రించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర కోశాధికారి నాని నగర సహాయ కార్యదర్శి సమీర్ ప్రవీణ్ బాబాజాన్ ప్రశాంత్ జగన్ కిరణ్ టాపిక్ సుఫియాన్ సుమన్ వల్లభ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాక్ డ్రిల్ కార్యక్రమం



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో దేవాలయం ముందు భాగంలో బుధవారం సైనిక దాడులు జరిగే నిమిత్తం ముందు చర్యలో భాగంగా మాక్ డ్రిల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మండల అధికారులు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ భారత, పాకిస్తాన్ దేశాల యుద్ధ వాతావరణం నెలకొందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు సైనిక దాడుల నుండి ఎలా రక్షించుకోవాలో మాక్ డ్రిల్ ద్వారా తెలిపారు. విమాన దాడుల ముప్పు ఉన్నప్పుడు లేదా మాక్ డ్రిల్ సమయం లో...హఠాత్తుగా తీవ్రమైన శబ్దంతో కూడిన సైరన్లు మోగించబడతాయి. వెంటనే సురక్షిత ప్రాంతాలకు బంకర్లు లేదా భద్రత గల గదులకు తరలాలి. ఆరు బయట ఉండ కుండా భవనం లోపలికి వెళ్లాలి. ఆరుబయట ఉంటే కింద పడుకుని రక్షించుకోవాలి. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలని శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్సై నరేంద్ర ,ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నర్సింమూర్తి ,డాక్టర్ వెంకట చిరంజీవి, ఇతర ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయములో బుధవారం శ్రీ వాసవి మాత జయంతి,రథోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శంకర్ రావు వేకువజాము నుండే అమ్మవారికి సుప్రభాత సేవాలు అభిషేకాదులు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 102 గోత్రములకు తాంబూల సమర్పణ,సామూహిక అర్చన,కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శంకర్ రావు భక్తులకు మహా మంగళహారతి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీ ఆర్యవైశ్య సంఘం వారిచే పానకము,పెసర పప్పు, అన్నదానం నిర్వహించారు. అలాగే సాయంత్రం నాలుగు గంటల నుండి పురవీధుల గుండా కన్యకా పరమేశ్వరి అమ్మవారిని రథంలో కూర్చోబెట్టి మేళతాళాలు మంగళ వాయిద్యాలతో ఆర్యవైశ్య మహిళల సంగీతం నృత్య నాట్యాల నడుమ ఘనంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన వీరబ్రహ్మం ఆరాధన మహోత్సవ వేడుకలు

### – భక్తాదులు, పురోహితులు లక్ష్మీనారాయణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎర్రగుంటలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పురములో గల వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి ఆరాధన మహోత్సవాలు పురోహితులు లక్ష్మీనారాయణ, భక్తాదులు, ఎల్ సి కె పురం ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితుల లక్ష్మీనారాయణ గణపతి పూజ, నవగ్రహాలు, శివునికి, అభిషేకం, వీర బ్రహ్మం విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం విగ్రహాలకు వివిధ పూలలతో అలంకరించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ వేడుకలను భక్తాదులు, ప్రజలు సహాయ సహకారాలతో, దాతల సహృదయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తదుపరి వీరబ్రహ్మం చరిత్ర, వారి మహిమలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట, ఎల్సికుపురం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజక వర్గంనకు సాగునీరు అందించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి లేఖ



**పుట్లూరు, మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని అన్ని చెరువులకు, కుంటలకు సాగునీరు అందించాలని కోరుతూ బిజేపి నాయకులు కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి ఓ లేఖను వ్రాయడం జరిగింది. బిజేపి నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సిఆర్ పటేల్ కు లేఖను పంపినట్లు తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు, యల్లనూరు, నార్పల మండలాలకు నీరు అందించేటువంటి సుబ్బరాయుడు సాగర్ డ్యాంకు గండికోట ఎత్తిపోతల పథకం ద్వారా నీరు అందించాలని కోరారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి అవ్వడానికి 300 కోట్లు ఖర్చు అవుతుందని అంచన వేశారని తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నిధులు తీసుకురావడానికి ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల దృష్ట్యా నిధులు కేటాయించడం లేదని తెలిపారు. నిధులను కేంద్రం ప్రభుత్వం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామ్మోహన్,సుబ్బయ్య,రాజశేఖర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగలరు...తహశీల్దార్ బ్రహ్మయ్య



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల వ్యాప్తంగా రేషన్ కార్డులు లేని వారు నూతన రేషన్ కార్డుల కోసం వారి గ్రామ సచివాలయ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డు పొందాలన్నా,రేషన్ కార్డులో పేరు మార్చుకోవాలనుకున్నా,హౌస్ హోల్డ్ మ్యాపింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. రేషన్ కార్డులో కొత్తగా కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డు వద్దనుకుంటే తొలగింపునకు దరఖాస్తు చేసుకోవచ్చని,కుటుంబ విభజనలో భాగంగా కొత్త రేషన్ కార్డు పొందవచ్చని తెలియజేశారు. రేషన్ కార్డులో చిరునామా మార్చుకోవచ్చని,తప్పులను సరిచేసుకోవచ్చని తెలియజేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలకు రేషన్ కార్డు లేకపోతే కొత్త కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. మండల వ్యాప్తంగా అర్హులైన వారు కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## అనారోగ్యం తో బాధ పడుతున్న జర్నలిస్టు కు ఆర్థిక సహాయం

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని ఓ టీవీ ఛానల్ లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున రూ.10 వేలు మొత్తం రూ. 20 వేలు చెక్కు రూపంలో జర్నలిస్టు గోపాల్ కు పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టులు వారి ఆరోగ్యాన్ని సైతం పక్కనపెట్టి నిత్యం ప్రజా సమస్యల కోసం వార్తలను సేకరించి,వాటిని కథల రూపంలో సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి ప్రజా చైతన్యాన్ని తీసుకొని వస్తున్నారు. అలాంటి జర్నలిస్టు అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తనను చాలా తలచి వేసింది అన్నారు. వెంటనే పాంచజన్య భారతి శ్రీనివాస్ ట్రస్ట్ తరఫున, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. అనారోగ్యంతో




బాధపడుతున్న పాత్రికేయ మిత్రునికి వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని అందించిన శ్రీనివాసులకు హిందూపురం ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షులు రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ షబ్బీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా అధ్యక్షులు రియాజ్, నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఈఓఆర్డీని ఘనంగా సన్మానించిన సర్పంచ్ సుభాషిణి రామాంజనేయులు

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండల ఈఓఆర్డీ వెంకటలక్ష్మిని ఆకలేడు సర్పంచు సుభాషిణి రామాంజనేయులు ఘనంగా సన్మానించడం జరిగింది.ఎంపీడీఓ భాస్కర్ ,పంచాయితీ సెక్రటరీలు నరసింహారెడ్డి, ఓబిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించినట్లు తెలియజేశారు. ఈఓఆర్డీ వెంకటలక్ష్మి సోమందేపల్లి ఎంపీడీఓగా ప్రమోషన్ పై వెలుతున్న శుభ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించినట్లు తెలియజేశారు. ఈఓఆర్డీ వెంకటలక్ష్మి నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచి పంచాయితీలలోని సమస్యలు పరిష్కారానికి ఏంతో కృషి చేశారని తెలియజేశారు. సొమందేపల్లి మండలంలో కూడా ఎంపీడీఓ గా మంచి పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

## దళిత ,గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆర్డిటిని కాపాడుకుంటాం

### అనంతలో దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరికంలో మగ్గిపోతున్న దళిత, గిరిజనుల జీవితాలను మార్చి... ఈ వర్గాల ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆర్డిటి సంస్థను ... ఎన్ని పోరాటాలు... త్యాగాలు చేసైనా కాపాడుకుంటామని అనంతపురం జిల్లా దళిత, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం నిలుపుదల చేసిన ఎఫ్ సి ఆర్ఏను వెంటనే రెన్యువల్ చేయాలని జిల్లా దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక దామోదర సంజీవయ్య భవన్ నుంచి.... కలెక్టరేట్ వరకు సాగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్ దళిత నాయకులు కెపి నారాయణస్వామి, చిన్న పెద్దన్న, నెరమెట్ల ఎల్లన్న, కుంటిమద్ది ఓబులేసు, ఎమ్మెస్ ఎఫ్ నాగేష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఫాదర్ విన్సెంట్ ఫాదర్ ఇక్కడ గ్రామీణ ప్రాంతాల్లో దళిత గిరిజనులు పేదరికంను చూసి.... చలించిపోయి... ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని.... ఆదుకోవాలని.. జీవితాలను మార్చాలని 1969 లో ఆర్ డి టి సంస్థను స్థాపించారని తెలిపారు. నాటి నుండి ఆర్డిటి సంస్థ ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పక్కా గృహాలు నిర్మించి, పేదరికంతో విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని పాఠశాలలు ఏర్పాటుచేసి ఉచిత విద్య, ఆసుపత్రులు నెలకొల్పి పేద ప్రజలకు ఉచిత వైద్యము అందించిన




మహానుభావుడు ఫెర్రర్ అని కొనియాడారు. ప్రభుత్వాలకు కూడా చేయలేని విధంగా దివ్యాంగులకు ప్రత్యేకంగా స్కూలు నిర్మించి బ్రెయిన్ లిపి ద్వారా విద్యాబుద్ధు లు నేర్పించారని కొనియాడారు. మహిళా సాధికారతను సాధిస్తూ పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి పునాదులు వేశారని కొనియాడారు. ఆర్డిటి సంస్థలో వేల మంది చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, నేడు అనంతపురం జిల్లాలో దళిత, గిరిజనులు సొంత ఇల్లు అయినా కట్టుకున్నారంటే అది కేవలం ఆర్డిటి సంస్థ ద్వారానే సాధ్యమైందన్నారు.

ఆర్డిటి లేని అనంతపురము జిల్లాను దళిత, గిరిజన ప్రజలు ఊహించుకోలేమని, అవసరమైతే గ్రామీణ ప్రాంతాల నుంచి దళిత గిరిజనులు తరలించైనా పెద్ద ఎత్తున పోరాటాలు చేసి ఆర్డిటి కాపాడుకుంటామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్, ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు మీనుగా రామాంజనేయులు దళిత నాయకులు కొర్రపాడు రమణ, చిన్న ఆంజనేయులు, ఈశ్వరయ్య, భాస్కర ,సిసి ఓబులేసు, రాఘవ,సంజీవులు, చెన్నంపల్లి ఓబులేసు, సత్యమయ్య, బళ్లారి ఎర్రిస్వామి, పకీరప్ప, దిలీపు, నాగరాజు, కదిరప్ప పుల్లన్న, ప్రజా సంఘాలు నాయకులందరూ పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి



**కదిరి, మేజర్ న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ముందస్తుగా అడ్మిషన్లు చేస్తున్నారని, విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థల మాఫియాను ప్రభుత్వం సీజ్ చేయాలని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ విద్యాసంస్థల్లో టెక్నో, ఈ టెక్నో,సి బ్యాచ్, ఐకాన్, ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్, ఐపిఎల్ పేర్ల తో విద్యా వ్యాపారం చేస్తూ కోట్లు దండుకుంటున్నారు. ఈ చైనా బ్యాచ్ స్ఫూర్తిగా తీసుకొని సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విద్యా సంవత్సరం ప్రారంభం కాక మునుపే కార్పొరేట్ పాఠశాలలు వీఆర్వోల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఇళ్ల వద్దకు వెళ్లి ముందస్తు అడ్మిషన్లు చేస్తూ లక్షల రూపాయలు దండుకుంటున్నట్లు ఆరోపించారు. విద్యాసంస్థల్లో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కుతూ 15000 వరకు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. కేవలం ధనార్ధన్య ధ్యేయంగా విద్యా వ్యవస్థ మారిందని అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.

## రాష్ట్ర పండుగగా సత్యసాయి జయంతి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషి

### హర్షం వ్యక్తం చేస్తున్న సత్యసాయి భక్తులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పుట్టపర్తి సత్యసాయి సాయిబాబా జయంతిని రాష్ట్ర పండుగ జీవోను విడుదల చేసిన శుభ సందర్భంగా బుధవారం మండల సత్యసాయి భక్తులు తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కన్వీనర్ మైలే శంకర్, డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర అభివృద్ధి చెందాలని రాష్ట్రాన్ని అగ్ర పతంలో నిలిపి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండాలని వారి లక్ష్యమని, వారి నిర్ణయాల వలన మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలని నిర్ణయం ఉన్న ఏకైక నాయకు డు చంద్రబాబు నాయుడు అన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముందు చూపు గల నాయకు రాలని, ఉన్నత విద్యావంతురాలని వారు ప్రజల కోసం మంచి కార్యక్రమాలను ప్రజలకు అందిస్తారని అందులో భాగంగానే సత్య సాయి బాబా జయంతి ఉత్సవాల ను రాష్ట్ర పండుగ



నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలియజేసే అసెంబ్లీలో ప్రస్తావించి పుట్టప ర్తి ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో చెప్పిన వెంటనే నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి సమస్యలపై ఆరా తీయడం జరిగిందని, అలాగే ప్రపంచవ్యాప్తంగా సత్య సాయిబాబా సేవలు ఎంతో గుర్తింపు ఉన్నదని వారి సేవలు గుర్తింపుగా రాష్ట్ర పండుగగా సత్య సాయి శత జయంతిని ప్రకటించడం పట్ల పల్లె సింధూర రెడ్డి కృషి ఎంతో అభినందనీయం అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లక్ష్యమని వారు తెలిపారు.కార్యక్రమంలో మాజీ సింగల్ బండ డైరెక్టర్ ఎం నరసింహులు, డి హనుమంత్ రెడ్డి, మహిళా కన్వీనర్ మణికుమారి, కే. నరసింహులు, పొర కల అభి సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వార్ల దేవాలయంలో 332వ ఆరాధన మహోత్సవం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం శాంతినగర్ లో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ వార్ల దేవాలయం నందు స్వామివారి 332వ ఆరాధన మహోత్సవం పురస్కరించుకుని స్వామివారి ప్రత్యేక అలంకారము మరియు హోమముల కార్యక్రమాలు అనంతరం అన్న ప్రసాద వితరణ శేష భక్త జనం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాంతినగర్ వాసులు, ఆలయ కమిటీ వారు మరియు గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు భక్తాదులందరికీ గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కే సంపత్ కుమార్ ఆచారి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్డిటి సంస్థకు ఎఫ్ సిఆర్ఏ వెంటనే రెన్యువల్ చేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా సేవలందించిన ఆర్ డి టి సంస్థ కు ఎఫ్ సి ఆర్ ఏ వెంటనే రెన్యువల్ చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్ డి ట సంస్థ 1969 నుండి నేటి వరకు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందించిన సేవలు మరువలేనివన్నారు.విద్య, వైద్య, ఆర్థిక



ప్రతి ఒక్కటి నీరుపేదలకు ఉచితంగా అందించిన ఆర్డిటికు ఇప్పుడు బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రద్దు చేయడం వెనకబడిన కులాలకు వెన్నుపోటు పొడిచడమే అన్నారు. ఈ రద్దును విరమించుకొని మరలా రెన్యువల్ చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రామంజి, మల్లేస్ నరసింహుడు ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సంకల్పసభను విజయవంతం చేయండి

### బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు పిలుపు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బహుజనుల రాజ్యాధికారం కోసం ఏర్పడిన బహుజన్ సమాజ్ పార్టీ నేతృత్వంలో బళ్లారి రోడ్డులో ఉన్న నేషనల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు గురువారం (నేటి) ఉదయం 10 గంటలకు నిర్వహించే బహుజన సంకల్ప సభను జయప్రదం చేయాలని బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి, రాయలసీమ ఇంచార్జ్ చిందనూరు నాగరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశం నిర్వహించి సంకల్ప సభ వివరాలను వెల్లడించారు. ఈ సంకల్ప సభకు ముఖ్య అతిథులుగా మాజీ డీజీపీ, బీఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ పూర్ణ చంద్రరావు, రాష్ట్ర అధ్యక్షులు బందల గౌతమ్ కుమార్, రాష్ట్ర కో ఆర్డినేటర్ పడం జ్యోతి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. బహుజనుల రాజ్యాధికారంతో పాటు స్థానిక సమస్యల గురించి చర్చించి, పరిష్కరించేదిశగా అడుగులు వేయడమే ఈ సభ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కావున జిల్లా, నియోజకవర్గాల నాయకులు, కమిటీల సభ్యులు, బహుజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎంఈఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీగా బి. నారాయణస్వామి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) అనంతపురం జిల్లా జాయింట్ సెక్రటరీగా బొందలదిన్నె నారాయణస్వామి నియమితులయ్యారు. ప్రస్తుతం రాయదుర్గం నియోజక వర్గంలోని డి.హీరేహల్ ఎం.పి.డి.ఓ కార్యాలయంలో నారాయణస్వామి నారాయాస్వామి జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించిన ఎం ఈ ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇన్ ఛార్జ్ బండారు శంకర్ కు ధన్యవాదములు తెలిపారు. ఎంపికకు సహకరించిన ఎంఈఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్ నాథ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంతరావు , జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ కు ధన్యవాదములు తెలిపారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరిగే ఉద్యమాలకు తరపున తప్పకుండా సహకారం అందిస్తానని నారాయణస్వామి తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్‌ను సందర్శించిన నగర పాలక సంస్థ కమిషనర్





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఇంకుడు గుంతలు, బెంచీలు, ఇతర పనుల కోసం ప్రెస్ క్లబ్ కమిటీ విజ్ఞప్తి మేరకు బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బంది ప్రెస్ క్లబ్ ను సందర్శించారు. వారికి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు ఆజాద్, కార్యదర్శి భాస్కర్ రెడ్డి లు మొక్క అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి గురించి వారితో సుదీర్ఘంగా చర్చించారు. ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ముందస్తు ఆడ్మిషన్లను నిలువరించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి అంజి డిమాండ్

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈ టెక్నో, ఒలంపియాడ్ తదితర పేర్లతో ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి తిరిగి అందజేస్తూ విద్యార్థుల తల్లితండ్రులను మోసపుచ్చుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ముందస్తు అడ్మిషన్లను నిలువరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ముందస్తు అడ్మిషన్లు చేయకూడదని కోరుతూ నారాయణ విద్యాసంస్థల ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. వివిధ రకాల కోర్సుల పేరుతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకటవ తరగతి విద్యార్థులకు కూడా రూ.30 వేల నుండి రూ.50 వేల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సరైన క్రీడా మైదానాలు లేకుండా, అద్దె అపార్ట్మెంట్లలో కార్పొరేట్ పాఠశాలలు నిర్వహిస్తు న్నా, అధికారులు పట్టించుకోకపోవడం పై మండిపడ్డారు. ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను



ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు, నాయకులు సంతోష్, యోగేంద్ర, మాంతేష్, నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు సమ్మె నోటీసు అందజేసిన కార్మికులు

**కదిరి, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ బిల్లులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20 తేదీ చేపట్టిన దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు కదిరి కమిటీ యూనియన్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ కు సమ్మె నోటీసు అందజేశారు. తమ డిమాండ్ల పరిష్కారానికి సమ్మె చేస్తున్నామని వారు కమిషనర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి తిరుపాల్, జనార్ధన, బాలకృష్ణ, చెన్న కృష్ణ, గంగప్ప, నరసింహమూర్తి, సిఐటియు నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్ అలీ, గంగాధర తదితరులు పాల్గొన్నారు.



## వివాహ కార్యక్రమానికి హాజరైన వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, కన్వీనర్ రామిరెడ్డి

**మడకశిర మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చందకచర్ల పంచాయతీ భీమరాయన పల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు గంగప్ప కుమార్తె మంజుల వివాహ వేడుకలు స్థానిక పట్టణంలోని చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ రామిరెడ్డి అదేవిధంగా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మడకశిర నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, చందకచర్ల పంచాయతీ అధ్యక్షులు నారాయణస్వామి, బూత్ కన్వీనర్ దివాకర్, మాజీ డీలర్ కొత్తలం నాగరాజు, నాగభూషణ్ రెడ్డి,, ఆమిదాల గొంది శ్రీరామ్ రెడ్డి, ముస్లిం ఐక్యవేదిక అధ్యక్షులు వసీం బేగ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ పై నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం హర్షం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ పై నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తీవ్ర హర్షాన్ని వ్యక్తం చేశారు. పాకిస్తాన్లో ఉగ్రవాదుల స్థావరాలపై భారత్ నిర్వహించిన దాడులను స్వాగతిస్తున్నాం అని తెలిపారు. మరో పెహల్గాం ఘటన జరగకుండా తగిన గుణపాఠం చెప్పారని ఆయన తీవ్ర హర్షాన్ని వ్యక్తం చేశారు. పాకిస్తాన్లో ఉన్న ఉగ్రవాదుల అన్ని స్థావరాలను ధ్వంసం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. పాకిస్తాన్ ఉడుత ఊపులకు, బెదిరింపులకు భారత్ తగిన గుణపాఠం చెబుతుందని ఈ అంశమే అందుకు ప్రధాన నిదర్శనం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే పాకిస్తాన్ చేసిన దాడులను పరిశీలిస్తే 26/11 ముంబై దాడి, పుల్వామా దాడి, ఊరి, పఠాన్ కోట్, పెహల్గాం దాడులతో తాము చూస్తూ ఊరుకోమని తగిన సమాధానం చెబుతామని భారత్ బలమైన సమాధానాన్ని చెప్పిందన్నారు. పాకిస్తాన్ దేశం ఒక వైఫల్యం చెందిన దేశం. అక్కడి ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్నారని తెలియజేశారు. మీ దేశంలోనే అనేక దాడులు అంతర్గత కలహాలతో అక్కడి ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. ఫిబ్రవరి 2025లో లష్కరే తోయిబా హాఫిజ్ సయ్యద్ సమీప బంధువు పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో మాట్లాడిన మాటలు భారత్ ను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి



చేస్తామని చెప్పడం పెహల్గాం ఘటన నిదర్శనమని దానికి ప్రతీకారంగా భారత్ ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొని బలమైన సమాధానం చెబుతుందని ఆపరేషన్ సింధూర్ తో బలమైన సమాధానాన్ని చెప్పిందన్నారు. భారతదేశం అన్యాయుధాలతో అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉందని దానికి తమ ఆర్మీ కూడా ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని దేశం పై జరిగే దాడులను ధీటుగా ఎదుర్కొనే సత్తా ఉన్న దేశం భారతదేశం అని కీర్తించారు. దేశంలోని ప్రతి ఒక్క పౌరుడిని కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాటం సాధించే సత్తా ఉన్న దేశం భారతదేశం అని స్పష్టం చేశారు. వాటిని వదిలి అమాయకులైన వారిపై దాడులు చేసే భారతదేశం గురించి ఆలోచించాల్సిన అవసరం కూడా అక్కడి ఉగ్రవాదులకు లేదని తెలిపారు. దీంతో భారతదేశంపై జరిగే ఎలాంటి దాడులనైన సమర్థవంతంగా ఎదుర్కొని వారికి తగిన గుణపాఠం చెప్పేందుకు తమ దేశం ఎప్పుడో సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భారత ఆర్మీ లోని ప్రతి ఒక్క జవాన్ కు ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. మేరా భారత్ మహాన్ జై హింద్ అని కీర్తించారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఊరేగింపు ఉత్సవాలు

### కనేకల్లు ఎర్రగుంటలో ఆరాధన

**కనేకల్, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని తారకరామ్ నగర్ లో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నందు మరియు మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం నందు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు గ్రామ ఉత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కనేకల్లు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం నుండి డాక్టర్ పై స్వామివారిని చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పట్టణ ప్రధాన వీధుల గుండా బాణాసంచా పేలుస్తూ కోలాట భజనలతో ఊరేగింపు నిర్వహించారు. ఉదయాన్నే వివిధ అభిషేకాలు హోమాలు తదితర పూజలు నిర్వహించినట్లు







అర్చకులు బాగన్న తెలిపారు. అలాగే ఎర్రగుంట నందు శ్రీ వీరబ్రహ్మేంద్ర ఆరాధన ఉత్సవాలు భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి వారిచే ఊరేగింపు నిర్వహించారు. వీరభద్రేశ్వర వేషధారణతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. తప్పట్లు తాళాలు కోలాట భజనలతో అంగరంగ వైభవంగా ఆరాధన ఉత్సవాలు నిర్వహించినట్లు అర్చకులు విజయేంద్ర ఆచారి తెలిపారు.

## మూడో రోజుకు చేరుకున్న
# మున్సిపల్ కార్మికుల ధర్నా

### ప్రజానాట్యమండలి కళాకారుల పాటలతో మరొక్కసారి పోరాటాలకి సంసిద్ధం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ముందురా. మున్సిపల్ కార్మికుల సమస్యల పైన ధర్నా కార్యక్రమం మూడో రోజుకు చేరుకోవడం జరిగినది ధర్నా కార్యక్రమానికి అధ్యక్షత బండారి ఎర్రి స్వామి గారు వహిస్తూ లిఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి ముత్తుజ గారు హాజరు కావడం జరిగినది వారు మాట్లాడుతూలి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో లినగరపాలక సంస్థ అధికారులు నిర్లక్ష్యత ధోరణి వహిస్తున్నారనిలి మున్సిపల్ కార్మికులు లిమండుటెండలలో మూడు రోజులు పాటు టెంటు వేసుకొని వారి సమస్యల పైన ధర్నా కార్యక్రమం చేపట్టిన కూడా కనీసం కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి అయినా నగరపాలక సంస్థ కమిషనర్ గారు కార్మికుల మధ్య లేకి రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందనిలి అనంతపురం పట్టణ ప్రజలకు ఎవరూ చేయలేని సేవలందిస్తున్న మున్సిపల్ కార్మికులు లిదేశవ్యాప్తంగా ప్రజలను భయాందోళన గురిచేసిన మహమ్మారి కరోనా సైతం లెక్కచేయకుండా ప్రజలే దేవుళ్ళని విధులు నిర్వహించినటువంటి మున్సిపల్ కార్మికుల సమస్యలను గుర్తించకపోవడం అధికారుల నిర్లక్ష్య దూరంగా కనబడుతుందిలి ప్రజలు కడుతున్న లిపన్ను రూపంలో కోట్లాది కోట్ల రూపాయలను దాచుకోవడం దోచుకోవడం తప్ప నగరపాలక సంస్థకు మరి ఏమి తెలియదనిలి , నగరపాలక సంస్థకు వచ్చిన లికమిషనర్లు అందరూ కార్మికులకు అండగా ఉంటామని హామీలతోనే మభ్యపెడుతున్నారు కానీ కార్మికుల కష్టాలను గుర్తించకపోవడం వారి సమస్యలను పరిష్కారం దిశగా నడచకపోవడం అధికారుల నిర్లక్ష్యత కళ్ళకట్టునట్లుగా కనపడుతుందనిలి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు అనారోగ్యంతో మరణించిన కార్మికుల లికుటుంబాల్లో ఒకరికి ఉపాధి కల్పించాలనిలి వారికి ఎక్స్గ్రేషియా అమలు చేయాలని అనంతపురం పట్టణ ప్రజలకు అనుకూలంగా లికార్మికుల సంఖ్య 200 మందినీ పెంచాలనిలి అదనపు కార్మికులకు లిఅధికారులతో పాలకవర్గాలతో చర్చల సందర్భంగా 15 వేల రూపాయలతో వేతనంతో పాటు ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేస్తామని చెప్పి అధికారులు మాట తప్పడం ఎంతవరకు కరెక్ట్ అని తెలియజేస్తున్నాములి దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు మీరు లిఇన్ సెక్షన్ విభాగంలో 2011 వ సంవత్సరంలో 309 మందికి తొమ్మిది నెలల పిఎఫ్ డబ్బులు ఎవరి జేబిలో దాగి ఉన్నాయో అధికారులు చెప్పాలనిలి పట్టణ ప్రజలందరూ రోడ్లమీద గుంతలలో లిరాత్రివేళ అనేక ఇబ్బందులు గురవుతున్నారని చెప్పినా కూడా ఆ గుంతల రోడ్లను మరమ్మత్తులు చేయడానికి 30 మంది కార్మికులను ఇంజనీరింగ్ సెక్షన్ భాగంలో పెంచమని అడుగుతున్న నేటికీ పరిష్కారం కానీ సమస్యగా మారిపోవడం జరుగుతున్నది ప్రజల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో నగరపాలక అధికారులు చెప్పాలనిలి రెగ్యులర్ కార్మికులకు మూడు సంవత్సరాలుగా బకాయి ఉన్న లిసరెండర్ లీవ్ నీ, సి డి ఎం ఏ గారితోను రాష్ట్ర ప్రభుత్వంతోనూ చర్చించి రెగ్యులర్ కార్మికులకు న్యాయం చేయాలనిలి , మున్సిపల్ కార్మికులందరికీ లిగ్రూప్ ఇన్సూరెన్స్ చేయించాలని ఎన్ని దపాలుగా మొరపెట్టుకుంటున్న నగరపాలక సంస్థకు వచ్చిన కమిషనర్లు అందరూ మాటకే పరిమితమవుతున్నారు కానీ ఆచరణలో లేకపోవడం మున్సిపల్ కార్మికులు చేసుకున్న దౌర్భాగ్యమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాములి తక్షణమే నగరపాలక సంస్థ కమిషనర్ గారు కార్మికుల సమక్షంలోకి వచ్చి మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం దిశగా నడచకపోతే లిఈనెల కార్మికుల చట్టాల పైన 20 వ తారీకున చేపట్టిన దేశవ్యాప్తంగా సమ్మె మున్సిపల్ కార్మికుల సమస్యల పైన 21, 22 కూడా కొనసాగిస్తామని తెలియజేయడం జరిగినదిలి ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏటీఎం నాగరాజు, నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం నగర అధ్యక్షులు ఎల్ ముత్తురాజు , నగర కార్యదర్శి సాకే తిరుమలేష్, నగర సహాయ కార్యదర్శి బంగ్లా రాఘవేంద్ర ప్రసాద్, పెన్నా, కుమార్, నాగేంద్ర, పుల్లన్న, మీసాల నారాయణ, మరియమ్మ, తదితర కార్మికులు పాల్గొనడం జరిగినది.

---

# మహిళలను ఆర్థికంగా నిలబెట్టే కుట్టు మిషన్ స్కీమ్‌పై వైసీపీ ఆరోపణలు తగదు..

**తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న**

**నాడు మహిళల తాళిబొట్లు తెంపి నేడు స్కాం అంటూ ఆరోపణలు**

**అవినీతి పార్టీకి అంతా అవినీతిలాగే కన్పిస్తుంది**



**అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా,సొంతకాళ్లపై నిలబడ్డాలనే ఉద్దేశ్యంతో కుట్టుమిషన్ నేర్పించి, ఉచితంగా కుట్టుమిషన్ అందజేసే కార్యక్రమంపై ఆరోపణలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న అన్నారు. బుధవారం జిల్లా టిడిపి పార్టీ ఆఫీస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ అవినీతి పార్టీ వైసీపీ అని, ఆ పార్టీకి ప్రజలకు ఉపయోగపడే స్కీమ్ లపై అవాస్తవాలను తమ నాయకులతో ప్రచారం చేయించి, ఉనికి చాటుకునే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు.రాష్ట్రంలో లక్ష మంది మహిళలకు మంచి చేయాలని మంచి ప్రభుత్వం చేస్తుంటే వైసీపీ పార్టీ వారి కళ్లలో కారం చల్లినట్లున్నదని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారన్నారు.

ఎఫ్.ఆర్.ఎస్ నమోదు చేసి 75 శాతం హాజరు కాబడిన మహిళలకు మాత్రమే ఉచిత కుట్టుమిషన్ అందజేయడం జరుగుతున్నదని తెలిపారు.ఇందులో ఎక్కడా కూడా అవినీతికి ఆస్కారం లేదని,వైసిపి నాయకులు మంచిని ఓర్వలేక పోవడం చూస్తుంటే జాలేస్తోందన్నారు. గత వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ కార్పొరేషన్ లో ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన లేదు సబ్సిడీలు అంటే తెలియకుండా అయిన పరిస్థితి నాసిరకం మద్యం అమ్మి ప్రజలు రక్తం తాగి ఆరోజు వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నప్పుడు వైసిపి బీసీ నాయకులు ఇప్పుడు మాట్లాడుతున్న వైసీపీ నాయకులు బీసీల మీద ఉక్కపాదంతో అణగ తొక్కినప్పుడు ఏమైనారు నాసరికం మద్యం అమ్మి, మహిళల తాళిబొట్లను తెంపి, నేడు నీతులు మాట్లాడటం సరికాదన్నారు.బీసీ మంత్రి సబిత మహిళల ఆర్థిక అభివృద్ధిపై చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కొనియాడారు. దాదాపుగా బీసీలు బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు సబ్సిడీలు ద్వారా పది నెలల్లోనే 8000 కోట్ల రూపాయలు అందించడమైనది.

తెలుగుదేశం ప్రభుత్వం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ 1000 మందికి పైగా శిక్షణ,ఉచిత కుట్టుమిషన్లను అందించేందుకు చొరవచూపడం అభినందనీయం అన్నారు. పేద, మధ్యతరగతి మహిళలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు భరోసానిస్తుందన్నారు. వైసిపి పార్టీ పనైపోయిందని అన్నారు.